


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 27-11-2019 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 68 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మన రాజ్యాంగం అత్యున్నతమైనది



## హక్కులు, బాధ్యతలు ఒకే నాణేనికి రెండు ముఖాలు

### రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ: హక్కులు, బాధ్యతలు ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. హక్కులను కాపాడుకోవాలంటే బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిన అవసరముందని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 ఏళ్లు పూర్తైన సందర్భంగా మంగళవారం పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో రాజ్యాంగ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు ఉభయ సభలనుద్ధేశించి రాష్ట్రపతి కోవింద్ ప్రసంగించారు.

ప్రపంపంచలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే మూలమని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానం ప్రపంచంలోనే అత్యున్నతమైనదనీ... 17వ లోక్‌సభకు 78 మంది మహిళా ప్రతినిధులు ఎన్నికవ్వడం ప్రజాస్వామ్య విజయమేనని రాష్ట్రపతి తరువాయి 2లో..

## హక్కులు, విధులకు సమాన ప్రాధాన్యత



న్యూఢిల్లీ: గత 70 ఏళ్లలో భారత్ బలమైన, సాధికారత గల ప్రజాస్వామ్య వ్యవస్థగా ఎదిగిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారతీయులకు గౌరవం, భారతీయుల ఐక్యత అనేవే రాజ్యాంగం మనకు ప్రసాదించిన మంత్రాలని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. నవంబర్ 26 ఓ వైపు సంతోషం, మరోవైపు బాధాకరమైన సంగతులతో ముడిపడి ఉంది. భారత దేశం ఇవాళ రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమైన విషయమైతే.. 2008లో ఇదే రోజున ముంబై ఉగ్రదాడులు తరువాయి 2లో..

## రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయం



అమరావతి : భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి నేటికి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జ్యోతి ప్రజ్వలన చేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి, పలువురు మంత్రులు తరువాయి 2లో..

# వైఎస్సార్ నవశకానికి మార్గదర్శకాలు

- డిసెంబరు 9 నుంచి సదరం
- వారానికి 2 సార్లు పత్రాలు జారీ
- డిసెంబరు 15 నుండి సిహెచ్ సిలలో వారానికి ఒక సారి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్



విశాఖ సిటీః సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ రాష్ట్రంలో ప్రస్తుతం 52 కేంద్రాలు ఉన్నాయి ధ్రువీకరణ పత్రాలు జారీకి 30 నుండి 40 రోజులు పడుతుంది నవంబర్ 20 నుండి రాష్ట్రంలో వై యస్ ఆర్ నవశకం కార్యక్రమం అన్ని కార్యక్రమాలకు మార్గదర్శకాలు విడుదల చేశాం చికిత్స అనంతరం కోలుకునే వరకు రోగగ్రస్తులకు వివిధ రకాలుగా పింఛన్లు మంజూరు గ్రామ వాలంటీర్ల సేవలను సక్రమంగా వినియోగించుకోవాలి జనవరి 1వ తేది నుండి అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు తప్పక అందాలి నవంబర్ 30 నాటికి వాలంటీర్ల సర్వే పూర్తి కావాలి డిసెంబరు 9 నుండి గ్రామాల్లో సోషల్ ఆడిట్ కు జాబితాలు 5 నుండి18 వరకు గ్రామ సభలు నిర్వహించి జాబితాలోకి రాని అర్హులను చేర్చాలి డిసెంబరు 20 నాటికి తుది జాబితా తయారు కావాలి అప్పటికి అర్హులు జాబితాలో లేకపోతే చేర్చే విధానం పక్కాగా తెలియజేయాలి

### జనవరి 1 నుండి కార్డులు జారీ..

రైతు భరోసా క్రింద 45.82 లక్షల మందికి నిధులు విడుదల. 2.45 లక్షల మంది ఖాతాలలో వ్యవహారాలు జరగక జమ కాలేదు. బ్యాంకర్లతో చర్చించి పరిష్కరించాలి తరువాయి 2లో..

## పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యం

### పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



రాజమండ్రి: రాష్ట్రంలో పర్యాటక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస రావు పేర్కొన్నారు. రాజమండ్రిలో పర్యాటక శాఖ అధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల పెట్టుబడిదారులకు అవగాహన సదస్సు (టూరిజం ఇన్వెస్టర్స్) సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రపంచంలో 45 శాతం దేశాలు టూరిజం మీద ఆధారపడి మనుగడ తరువాయి 2లో..

## వాల్తేరు జోన్ కొనసాగింపుపై రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలం

### రైల్వే బోర్డు చైర్మన్‌తో విజయసాయి రెడ్డి భేటీ



న్యూఢిల్లీ: వాల్తేరు డివిజన్‌ను కొత్తగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వేలో కొనసాగించే అంశంపై రైల్వే బోర్డు చైర్మన్ వినోద్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డి మంగళవారం ఇక్కడి రైల్ భవన్‌లో యాదవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దక్షిణ కోస్తా రైల్వేలో వాల్తేరు డివిజన్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత నెల 30న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖ గురించి విజయసాయి రెడ్డి ప్రస్తావించినపుడు యాదవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైళ్ళు, రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో చేసిన విజ్ఞప్తుల గురించి కూడా విజయసాయి రెడ్డి గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైళ్ళను ప్రవేశపెట్టే అంశం ప్రస్తుతం బోర్డు పరిశీనలో తరువాయి 2లో..

## రష్యా వెళుతున్న విద్యార్థినులకు కలెక్టర్ అభినందన



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు క.ఎల్.ఎస్.పి.వర్షిని, సిహెచ్. మహేశ్వరి రష్యాలో జరిగే పరిశోధనాత్మక శిక్షణకు ఎంపికైన తరువాయి 2లో..

# రాజీనామా చేస్తున్నా...



ముంబై: బీజేపీ నేత దేవేంద్రఫడ్నవిస్ మంగళవారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఫడ్నవిస్ ఇవాళ రాజ్‌భవన్‌లో గవర్నర్ భగత్‌సింగ్ కొష్యారీకి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఫడ్నవిస్‌తోపాటు బీజేపీ సీనియర్ నేతలు గవర్నర్‌ను కలిసినవారిలో ఉన్నారు.

బుధవారంలోగా బలం నిరూపించుకోవాలంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో హైడ్రామా మంగళవారం పతాక స్థాయికి చేరింది. డిప్యూటీ సీఎం పదవికి ఎన్సీపీ నేత అజిత్ పవార్ రాజీనామా చేసిన కొద్ది సేపటికే సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కూడా అదే బాటలో పయనించారు. తాను కూడా గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీని కలిసి రాజీనామా సమర్పించనున్నట్టు ఆయన ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పు, తదనంతర పరిణామాల నేపథ్యంలో సీఎం ఫడ్నవిస్ ఇవాళ మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ..

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ-శివసేన కూటమికి అధికారం కట్టబెట్టారు. ప్రభుత్వ ఏర్పాటుకు మేము ప్రయత్నించినప్పటికీ... దురదృష్టవశాత్తూ శివసేన బేరసారాలకు దిగడం మొదలు పెట్టింది. ఎన్నికలకు ముందు శివసేనకు సీఎం పదవి ఇస్తామని ఎలాంటి హామీ ఇవ్వలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేద్దామని మేము అడిగినప్పుడు వాళ్లు నిరాకరించారు. హాస్యాస్పదంగా శివసేన తమకే మెజారిటీ ఉందంటూ చెప్పు కొచ్చింది. కానీ ఒక్క పార్టీ కూడా బలం నిరూపించుకోలేదు. అందుకే రాష్ట్రపతి పాలన వచ్చింది అని పేర్కొన్నారు.

సిద్ధాంత వైరుధ్యమున్న మూడు పార్టీలు ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఒక్కటయ్యాయనీ... వారి ఎజెండా కేవలం బీజేపీని అధికారం నుంచి దూరం చెయ్యడం మాత్రమేనని దేవేంద్ర ఫడ్నవిస్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఏర్పాటులో మాకు సాయం చేయాలని అజిత్ పవార్ నిర్ణయించుకున్నారు. తరువాయి 2లో..



# జి.వి.యం.సి లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ ప్రతిజ్ఞ

**- కమిషనర్ డా. జి.సృజన**





విశాఖపట్నం : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జి.వి.యం.సి కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.వి.యం.సి కమీషనర్ డా.జి.సృజన ముందుగా రాజ్యాంగ రూపకర్త అయిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలను వేసారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం 1949 నవంబర్ 26న ఆవిష్కరించబడినదని, అలాగే భారత రాజ్యాంగం భారతదేశానికే సర్వోత్కృష్ట చట్టం అని, ప్రతి ఒక్కరూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేసి చిత్త శుద్ధితో పని చేయాలన్నారు. అనంతరం అధికారులు మరియు ఉద్యోగులతో కమీషనర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో

అదనపు కమీషనర్లు ఆర్. సోమన్నారాయణ, డా.వి.సన్యాసిరావు, సి.ఎం.ఓ. హెచ్ డా. హేమంత్, సి.సి.పి ఆర్.జె. విద్యుల్లత, ఎస్.ఈ లు, ఈ.ఈ. లు, ఎ.ఎం.ఓ. హెచ్.లు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేశాన్ని సంరక్షించేది యువతరమే

**- క్రమశిక్షణే అభరణంగా నిలవాలి - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రాయూనివర్సిటీ : దేశాన్ని, సమాజాన్ని నిరంతరం సంరక్షించే సమున్నత బాధ్యత యువతపైనే ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా కళాశాల వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి తదనుగుణంగా యువత పయనించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ నిర్మాణంలో యువత ముఖ్యభూమిక పోషిస్తారని, మన దేశానికి యువతే సంపదగా నిలుస్తున్నారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల దేశానికి అత్యుత్తమ న్యాయమూర్తులను తీర్చిదిద్ది అందించిందన్నారు. వీరిలో జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ రోహిణి వంటి వారు ఎందరో ఉన్నారన్నారు. ఇటువంటి ఘనచరితను మరింత ఇనుమడింప చేసే విధంగా నడచుకోవడం నేటి తరం విద్యార్థుల బాధ్యత అన్నారు. ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి దామోదర రావు మాట్లాడుతూ ప్రాధమిక విధుల ప్రాధాన్యతను వివరించారు. యువతకు దిశానిర్ధేశం చేస్తూ దేశ నిర్మాణంలో వారు పోషించాల్సిన భూమికను తెలియజేశారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం, దేశ వికాసానికి ఉపకరిస్తున్న తీరును తెలియజేశారు. పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ శక్తివంతమైన రాజ్యాంగాన్ని దేశానికి అంబేద్కర్ అందిచారన్నారు. ఆచార్య మధుసూధన రావు మాట్లాడుతూ నిజమైన రాజ్యాంగ స్ఫూర్తిని నిలుపుకుంటూ ముందుకు సాగాలన్నారు. సామాజిక సమానత్వానికి రాజ్యాంగం ఉపకరిస్తోందన్నారు.

కార్యక్రమంలో ఆచార్య శోభశ్రీ, ఆచార్యవిజయలక్ష్మి, ఆచార్య రాజ్యలక్ష్మి, న్యాయవాది ఫోరం ఫర్ లీగల్ ప్రొఫిషనల్స్ ప్రతినిధి కె.మురళీ, డాక్టర్ ఎల్.వి.కె ప్రసాద్ , డాక్టర్ పి.ఆర్.ఆర్ ప్రకాష్, విద్యార్థి వ్యవహారాల డీన్ జి.సుధాకర్, డాక్టర్ ఎస్.హరనాథ్ పాల్గొనగా కార్యక్రమానికి స్వాగతం డాక్టర్ పల్లవి పలకగా, వందన సమర్పణ డిఎస్ఎల్ఏ సభ్యురాలు వీరలక్ష్మి చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

భీమునిపట్నం: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక రెల్లి వీధి జంక్షన్, బి.సి హాస్టల్ ఎదురుగ ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాలకు పాలాభి షేకం, అనంతరం పూల మాలు వేసి నివాళులర్పించారు.

భీమిలి పట్టణ ఎస్.సి సెల్ అద్యక్షులు పందిరి విజయ్, ముక్కి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, శిల్లా కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నరసింగ రావు, జీరు వెంకట రెడ్డి, బి.సి సెల్ అద్యక్షులు వాసుపల్లి కొండబాబు, ప్రచార కమిటీ అద్య క్షులు ఎర్రయ్య రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి.వి రమణ, మధు నాయుడు, శిల్లా వంశి రెడ్డి, సి.హెచ్. అప్పలరాజు, ఎ.సూర్య ప్రకాష్ రావు, కొండ్రు రామ సూరప్పడు, గౌరీ నాయుడు, కాస రపు చిన్న ఎల్లాజి, ప్రమీల, స్వర్ణ లత, రాజేశ్వరి, రామయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తోటవీధి కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం

భీమునిపట్నం: స్థానిక ఎస్.ఓ.ఎస్ విలేజ్ కుటుంబ బలోపిత కార్యక్రమం ద్వారా మంగళవారం తోటవీది కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరం లో వృద్దులు, చిన్నపిల్లలు, మహిళలు సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రక్త పరిక్షలు మందులు సిరప్స్ ఉచితంగా పంపిణి చేసారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ లక్ష్మి కొండమ్మ, డాక్టర్ చిన్నయిలు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ ఎఫ్ ఎస్ పి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె దుర్గరాజు,వి.సత్యనారాయణ, లు పాల్గొన్నారు.

## జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పాదయాత్ర, సంతకాల సేకరణ




విశాఖపట్నం: జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారమ పాత గాజువాక జంక్షన్ లో పాదయాత్ర, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు జి.సుబ్బారావు హాజరై మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం నుండి ప్రభుత్వ రంగ సంస్థలను, మన బిడ్డల భవిష్యత్తు, విశాఖ అభివృద్ధిని, కాపాడుకుందాం. రండి కదలి రండి అని ఈరోజు పాత గాజువాక ఏరియాలో ఉన్న అసంఘటిత కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసిరు సిఐటియుగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పాద యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం 10 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. సి పి ఐ (ఎం) గాజువాక జోనల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు, మాట్లాడుతూ విశాఖ నగరం అబి వృద్ధి ప్రభుత్వ రంగ సంస్థల వల్ల సాధ్యం అయ్యిందని అన్నారు. విశాఖ పోర్టు, స్టీల్ ప్లాంట్, డాక్ యార్డు , షిప్ యార్డు , ఎల్ ఐ సి, ప్రభుత్వ బ్యాంకులు, రైల్వే, ఎన్ఎస్‌టిఎల్, ఎన్‌టిపిసి, హెచ్‌పిసిఎల్, బిఎస్ఎన్ఎల్, ఎయిరిండియా, వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలు విశాఖపట్నంలో నెలకొల్పడం ఫలితంగా విశాఖ అభివృద్ధి జరిగిందన్నారు. 20 లక్షల జనాభా కి ఉపాధిని కల్పించే స్థాయికి విశాఖ నగరం ఎదిగిందంటే దానికి మూలకారణం విశాఖ లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలని అన్నారు. వేలాది కార్మికులకు శాశ్వత ఉపాధి, లక్షల మంది కార్మికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ని ఈ ప్రభుత్వ రంగ సంస్థలు కల్పిస్తున్నాయని అన్నారు . ఈ విధంగానే విశాఖ నగరం అభివృద్ధి అయిందని అన్నారు. దురదృష్టవశాత్తు మోడీ ప్రభుత్వం రెండోసారి గెలిచిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ను అమ్మేయడమే లక్ష్యంగా పరిపాలన చేస్తన్నదని అన్నారు . ప్రభుత్వ రంగ సంస్థలకు వర్క్ ఆర్డర్లు ఇవ్వకుండా మొదట నష్టాల బాట పట్టించి ఆ తరువాత నషాలు ఉన్నాయి కాబట్టి అమ్మేయాలనే విధానాలను ఈ ప్రభుత్వం అవలంబిస్తున్నదని అన్నారు . ఇటీవల నిర్మల సీతారామన్ గారు ఎయిర్ ఇండియా ని మార్చిలోగా అమ్మేస్తున్నామని ప్రక టించారని అన్నారు. స్టీల్ ప్లాంట్‌ని దక్షిణ కొరియా కంపెనీ పోస్కోకి కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని అన్నారు. బ్యాంకులను , ఎల్ఐసి లని ప్రైవేటు పరం చేయడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా ప్రైవేటుపరం జరిగితే విశాఖ ప్రజలకు ఇప్పటి వరకూ ఉన్న భద్రత, భరోసా లు భవిష్యత్ లో ఉండవని అన్నారు. కార్మికులకు ఉపాధి గ్యారెంటీ అనేది లేకుండా పోతుందని అన్నారు. అందుకనే లక్షలాది మంది కార్మికులకు, ప్రజలకు ఉపాధి ని కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం విశాఖ ప్రజల భాద్యత అని అన్నారు. ఈ భాద్యత ను సిఐటియు తీసుకొని 10 లక్షల సంతకాలు సేకరించి ప్రధాన మంత్రి గారికి మెమోరాండం ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని అన్నారు . సిఐటియు ఆధ్వర్యంలో జరిగే ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి గొల గాని. అప్పారావు. ఏ.లోకేష్, రాజేంద్రప్రసాద్.ముద్దాడప్రసాద్, కె. కిరీటం, కె.వి.రమణ,. నాయుడు, రాము, గణేష్, పల్లెల.నర్సింగరావు, నాగరాజు, నాగమణి. అప్పల నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మన రాజ్యాంగం అత్యున్నతమైనది

కొనియాడారు. భీమ్‌రావు అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ ముసాయిదా కమిటీ అసమాన వివేకం, నిజాయితీ, ఓర్పు, శ్రద్ధలతో రాజ్యాంగానికి తుది రూపు ఇచ్చిందని రాష్ట్రపతి కొనియాడారు.

## హక్కులు, విధులకు సమాన ప్రాధాన్యత

చోటు చేసుకోవడం బాధాకరమైన విషయం. ముంబై దాడుల్లో అసువులు బాసిన అందరికీ నివాళులు అర్పిస్తున్నా... అని ప్రధాని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం పౌరుల హక్కులు, విధులకు సమాన ప్రాధాన్యం ఇచ్చిందననీ... మన రాజ్యాంగం యొక్క ప్రత్యేకత ఇదేనని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగం మనకు సూచించిన విధుల్లో ఎన్ని నిర్వర్తిస్తున్నామో ఒక్కసారి అందరూ ఆలోచించుకోవాలని ప్రధాని కోరారు. భారతీయ పౌరులముగా దేశాన్ని పటిష్టం చేసేలా మనం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నామో ఒక్కసారి ఆలోచించండి.. అని ప్రధాని ప్రశ్నించారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై అచంచల విశ్వాసాన్ని కొనసాగిస్తున్న 130 కోట్ల మంది భారతీయులను శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి ఎన్నడూ విఘాతం కలగకుండా స్థిరంగా కొనసాగడం చాలా ఆనందంగా ఉంది. ఎవరైనా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తే వారి ప్రయత్నాలు సఫలం కాకుండా ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలి... అని ప్రధాని పిలుపునిచ్చారు. కాగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన వేడుకలకు విపక్షాలు హాజరు కాలేదు. ఓ వైపు ఉభయ సభలు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగానే.. మరోవైపు పార్లమెంటు ఆవరణంలోకి అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ చీఫ్, సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, శివసేన నేత అరవింద్ సావంత్ తదితరులు ఆందోళన చేపట్టారు.

## రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ విశ్వభూషన్ , మంత్రులు అబ్కేద్కర్ చిత్ర పటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ గవర్నర్ భిశ్వభూషన్ హరిచందన్ మాట్లాడుతూ.. రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. దేశ సమగ్రత దెబ్బతీసే విధమైన చర్యలను ఉపేక్షించకూడదన్నారు. హక్కులకు భంగం కలిగితే ఎవరైనా కోర్టుకు వెళ్లొచ్చునని సూచించారు. న్యాయ వ్యవస్థ, పాలనా వ్యవస్థలు ప్రజలకు రక్షణా ఉంటాయి. సమస్యలు ఎన్నిఉన్నా.. పౌరులు తమ హక్కులను పరిరక్షించడమే కాకుండా వారి బాధ్యతలను నిర్వర్తించాలి. స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసి అహింసా పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని గవర్నర్ అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కులు ఉండాలని ఆకాంక్షించారు. బడుగు, బలహీన వర్గాలకు మెరుగైన విద్యను అందించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపడం బాధ్యతగా భావించాలని కోరారు. అందుకే ప్రభుత్వం అమ్మఒడి కార్యక్రమం ద్వారా అమ్మలకు చేయూతను ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అంటరానితనం రూపుమాపేందుకు కృషి చేశారని ప్రశంసించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో తయారు చేశారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నవరత్నాలు ద్వారా అన్ని వర్గాల పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. అవినీతి లేని ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేయడమే సీఎం జగన్ లక్ష్యమని, ఆ దిశగా పాలన సాగిస్తున్నారని ప్రశంసించారు.

## వైఎస్సార్ నవశకానికి మార్గదర్శకాలు

మత్స్యకార భరోసా క్రింద విడుదల చేసిన మొత్తాలను కూడా రైతులకు అందాలి బ్యాంక్ లు తమ అప్పు లకు జమ చేయరాదు స్పందన కార్యక్రమంలో అర్ధ వంతమైన, నాణ్యమైన పరిష్కారానికి పునశ్చరణ తరగతులు జిల్లాల వారీగా నిర్వహించాం విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు అనుసరించి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. రైతు భరోసా సక్రమంగా అందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్టు వెల్లడించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ యల్ . శివ శంకర్, జిల్లా ఎస్పి అట్టాడ బాబుజి, సహాయ కలెక్టరు ప్రతిష్ట జేసి 2 ఎమ్.వి. సూర్య కళ, డి ఆర్ డి ఏ పిడి విశ్వేశ్వరరావు, జిల్లా సరఫరా అధికారులు నిర్మలా బాయి, శివ ప్రసాదు, జిల్లా పరిషత్ సీఈవో రమణ మూర్తి డి పి ఓ శిరీష రాణి డిఎంఅండ్హెచ్ఓ తిరుపతి రావు డిటిహెచ్ నాయక్ వ్యవసాయ శాఖ జెడి మల్లికార్జున రావు సాంఘిక సంక్షేమ శాఖ డీడీ జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్తేరు జోన్ కొనసాగింపుపై రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలం

ఉన్నట్లు యాదవ్ తెలిపారు. దేశంలోని అత్యధిక ఆదాయం కలిగిన రైల్వే డివిజన్లలో వాల్తేరు డివిజన్ అయిదో స్థానంలో ఉంది. 125 ఏళ్ళ చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను రద్దు చేసి దానిని విజయవాడ డివిజన్ కిందకు తీసుకురావాలన్న ప్రతిపాదన ఆర్థిక భారంతో కూడుకున్నదే కాకుండా రాష్ట్ర ప్రజల మనోభావాలకు ఏ విధంగా విరుద్దమో విజయసాయి రెడ్డి బోర్డు చైర్మన్‌కు వివరిస్తూ రైల్వే చరిత్రలోనే ఎక్కడా ఇలా డివిజన్‌ను రద్దు చేసిన దృష్టాంతాలు లేవని తెలిపారు. దీనిపై యాదవ్ స్పందిస్తూ వాల్తేరు డివిజన్ కొనసాగింపుపై బోర్డు సానుకూలంగా వ్యవహరిస్తుందని హామీ ఇచ్చారు. కొత్త రైళ్ళను ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత గురించి విజయసాయి రెడ్డి బోర్డు చైర్మన్‌కు వివరించారు. డోన్, నంద్యాల మీదుగా కర్నూలు - విజయవాడ మధ్య రాత్రి వేళ కొత్త రైలును ప్రవేశపెట్టాలని కోరారు. కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. అలాగే తిరుపతి- సికింద్రాబాద్ మధ్య కొత్తగా తేజస్ ఎక్స్‌ప్రెస్ ప్రవేశపెట్టాలని, మచిలీపట్నం-యశ్వంత్‌పూర్ మధ్య ప్రస్తుతం వారానికి మూడు రోజులు నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ ఉదయం 7 గంటలకు చేరేలా ప్రతి రోజు నడపాలని, తిరుపతి-సాయి నగర్ షిరిడీ వయా గూడూరు, నెల్లూరు, ఒంగోలు మధ్య కొత్త రైలును ప్రవేశపెట్టాలని, తిరుపతి-వారణాసి మధ్య రైలు సర్వీసును ప్రవేశపెట్టాలని, ధర్మవరం- విజయవాడ మధ్య నడుస్తున్న రైలు ప్రయాణ సమయాన్ని తగ్గించి ఉదయం 7 గంటలకల్లా విజయవాడ చేరేలా మార్చాలని, విజయవాడ - బెంగుళూరు మధ్య ఒంగోలు, నెల్లూరు మీదుగా డైలీ నడిచే రైలును ప్రవేశపెట్టాలని, చిత్తూరు నుంచి విశాఖపట్నం మీదుగా విజయనగరం వరకు నూతన రైలును ప్రవేశపెట్టాలని కోరారు. చెనై- హైదరాబాద్- చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు, తిరుపతి- లింగంపల్లి- తిరుపతి మధ్య నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, నర్సాపూర్- హైదరాబాద్ మధ్య నడిచే నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్- తిరువనంతపురం మధ్య నడిచే శబరి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ ప్రయాణ వేగాన్ని పెంచాలని కూడా విజయసాయి రెడ్డి బోర్డు చైర్మన్‌ను కోరారు.

## పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యం

సాగిస్తున్నాయని అన్నారు. అలాగే టూరిజానికి అవకాశం ఉన్న పలు ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి భద్రతకు ప్రాధాన్యం కల్పించాలని మంత్రి అధికారులను అదేశించారు. ఈ క్రమంలో పర్యాటక ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టుల కోసం పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని మంత్రి తెలిపారు. కోనసీమ ప్రాంతంలో సందర్శకులను ఆకర్షించేందుకు అగ్రి టూరిజంను కూడా అభివృంద్ధి చేస్తామని అవంతి తెలియజేశారు. సీతానగరం మండలంలో ఉన్న రామవరపు ఆవను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అన్నారు.

## రాజీనామా చేస్తున్నా...

ఆయనతో మాట్లాడిన తర్వాత.. దాని ఆధారంగా మేము ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అయితే ఇవాళ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం.. తాను మాతో కలిసి కొనసాగలేనంటూ అజిత్ పవార్ రాజీనామా ఇచ్చారు. ఆయన రాజీనామా చేయడంతో మాకు మెజారిటీ లేకుండా పోయింది. అందుకే నేను గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పించాలని నిర్ణయించుకున్నాను.. అని ఫడ్నవిస్ వివరించారు.

## రష్యా వెళుతున్న విద్యార్థినులకు కలెక్టర్ అభినందన

సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, జె.సి శివ శంకర్ అభినందించారు. వారి పరిశోధన గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉపయోగపడే బహుళార్థసాధక రోబోట్ ను రూపొందించామని, వ్యవసాయ పనులలో రైతుకు ఎంతో సహాయం గా ఉంటుందని విద్యార్థినిలు తెలిపారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు పది రోజుల పాటు రష్యాలోని సోచి జిల్లా సిరియాస్ సెంటర్ లో జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రూపవతి తెలియజేశారు. భారత ప్రభుత్వ నీతిఆయోగ్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన అటల్ ఇన్నోవేషన్ మారథాన్ 2019 నకు కొమ్మాది విద్యార్థిని వర్షిని, ప్రకాశం జిల్లా పెదపావని కి చెందిన మహేశ్వరి అర్హత సాధించి ఎంపికయ్యారు. వీరి శిక్షణకు ప్రయాణానికి అవసరమైన రూ.70 వేల విలువగల బ్యాగులు, దుస్తులు, బూట్లు మొదలైనవి గురుకుల పాఠశాల వారు కలెక్టరు ద్వారా అందజేశారు. విద్యార్థినులు గైడ్ గా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ రూపవతి 27వ తేదీన ఢిల్లీ బయలుదేరి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, జిల్లా సమన్వయకర్త ఆర్. డి. విల చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి భారత రాజ్యాంగం

## గీతం న్యాయ కళాశాల డైరక్టర్ అనితారావు




సాగర్‌నగర్‌: గడిచిన 70 సంవత్సరాలలో భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగం ఎంతో దోహద పడిందని ముఖ్యంగా ఎన్నో అటుపోట్లు ఎదురైనప్పటికి తట్టుకునే నిలిచిందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అవిర్భవించి 70 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం జరిగిన నేషనల్ లా డే మరియు సంవిధాన్ దివష్ కార్యక్రమంలో అమె ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం అమె మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పరిరక్షించడంమే కాక ప్రభుత్వాలకు దిశ నిర్ధేశం చేయడంలో, న్యాయవ్యవస్థకు సహితం అత్యవసర పరిస్థితులలో రాజ్యాంగం అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో న్యాయ విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.

గీతం ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ (జిమ్‌సర్) వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ విద్యార్థులకు భారత రాజ్యాంగ అవిర్భావం గుర్చి వివరించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని వైద్య విద్యార్థులు ప్రతిజ్ఞా చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయ ప్రకాశ్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.రమణరావు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్టీసి కార్మికులపై తెలంగాణ ప్రభుత్వ నిర్బందం ఆపాలి




విశాఖపట్నం: తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసి కార్మికులపై ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్భందం ప్రయోగిస్తున్నది. విధుల గురించి ఆర్టీసి డిపోలకు వెళ్తున్న కార్మికులను పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేస్తున్నదని ఈ దుర్మార్గమైన నిర్భంద చర్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడనాడి ఆర్టీసి కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ తెరాస ఇచ్చిన హామీని అమలు చేసి ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయమని గత 53 రోజులుగా తెలంగాణ ఆర్టీసి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. కార్మికవర్గం చేస్తున్న ఆందోళనకు సిఐటియు సంఘీభావాన్ని తెలియజేస్తున్నది. ఈ కార్యక్రమానికి సిఐటియు గ్రేటర్ విశాఖ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి. కుమార్, నగర ఉపాధ్యక్షులు వై.రాజు, కార్యదర్శులు బి.జగన్, డి.అప్పలరాజు, సిఐటియు నాయకులు వి.కృష్ణారావు, కె.నర్సింగ రావు, అప్పారావు, ఎం.సూరీడు, జి.పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిసిఎ పరీక్షలలో గీతం విద్యార్థుల ప్రతిభ




సాగర్‌నగర్‌: అంతర్జాతీయ అకౌంటింగ్‌లో పేరొందిన యుకెకు చెందిన అసోసియేషన్ ఆఫ్ ఛార్టర్డ్ అండ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఎసిసిఎ) నిర్వహించిన పరీక్షలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కు చెందిన 8 మంది బికామ్ (ఆనర్స్) విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణత సాధించారని ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు. ఎసిసిఎ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించన వారికి జారీచేసే వృత్తి నైపుణ్యాన్ని తెలిపే అర్హత సర్టిఫీకేట్ ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాలలో గుర్తింపు కలిగి ఉంటుందని, తద్వారా ఎసిసిఎ వృత్తి నిపుణులకు బహులజాతి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌కు ఎసిసిఎ తో గల ఒప్పందం కారణంగా బికామ్ (ఆనర్స్) కోర్సుతో పాటు ఎసిసిఎ సబ్జెక్టులపై గత మూడు సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తొలి ప్రయత్నంలోనే గీతం విద్యార్థులు బికామ్ కోర్సుతో పాటు ఎసిసిఎ ఉత్తీర్ణత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందనలు తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగదినోత్సవం నిర్వహణ




ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: దేశానికి రాజ్యాంగమే రక్షణగా నిలుస్తోందని విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఎస్సీ, ఎస్టీ, బిసి సి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని శాసన సభ్యులు గొల్ల బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనివాస రావు మాట్లాడుతూ సుధృఢమైన రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూజ్యనీయుడన్నారు.

పాయకరావు పేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ నవ సమసమాజ స్థాపన ధ్యేయంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారన్నారు. ఇటువంటి రాజ్యాంగం ప్రపంచంలో మరేదేశానికి లేదన్నారు. అందుకే అంబేద్కర్‌ను నిరంతరం పూజ్యనీయులన్నారు.

అసోసియేషన్ అద్యక్షుడు ఆచార్య పి.అర్జున్ మాట్లాడుతూ దేశ సర్వతోముఖాభివృద్ధికి అంబేద్కర్ తీర్దిచిద్దిన రాజ్యాంగమే మూలాధారమన్నారు. విశ్వవిద్యాలయం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు సమిష్టిగా కలసి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసారన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ దేశ బధ్రతకు, ఐక్యతకు అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే భూమికగా నిలుస్తోందన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.సత్యనారాయణ, ఆచార్య ఎస్.సుమిత్ర, మాజీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, డీన్‌లు ఆచార్య నల్లా సత్యనారాయణ, ఆచార్య టి.వెంకట క్రిష్ణ, ఆచార్య జి.సుధాకర్, ఆచార్య ఎన్.ఏడి పాల్, వార్డెన్లు ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య జి.యోహాన్ బాబు, ఆచార్య వై.అబ్బులు, ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఆటా అద్యక్షులు ఆచార్య జాలాది రవి, కార్యదర్శి డి.వి రామకోటి రెడ్డి, ఏయూఇయూ అద్యక్షులు జి.వి రవికుమార్, ఆచార్య మధుసూధన్, ఆచార్య నాగేశ్వర రావు, డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ ఎస్.హరనాథ్, ఆచార్య రాజేంద్ర కర్మాకర్, ఆచార్య పరిశోధకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏయూ అంబేద్కర్ విగ్రహం నుంచి హాస్టల్స్, ఏయూ అంబేద్కర్ న్యాయకళాశాల, ఏయూ అవుట్‌గేట్, సిరిపురం మీదుగా ఏయూ పరిపాలనా కార్యాలయం వరకు సాగింది.

ర్యాలీలో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులచేత శాసన సభ్యులు గొల్ల బాబూరావు రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు.

# దివ్యాంగులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం: దివ్యాంగులను విభిన్న ప్రతిభావంతులుగా గుర్తిస్తూ ప్రభుత్వం వారికి అన్ని రంగాలలో రిజర్వేషన్లను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన 27 మంది దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. వృద్ధులు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లను ఉపయోగించుకొని అవకాశాలను అందిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు. శారీరక లోపం ఉన్నప్పటికీ వీరు ఎంతో శ్రద్ధతో పని చేస్తారని, ఉద్యోగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. జీ.వీ.ఎం.సీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య మొదలైన శాఖలలో బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తూ 42 మంది దివ్యాంగులను ఎంపిక చేసి ఆయా శాఖలకు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వరరావు, డి.ఆర్.ఓ. ఎమ్.శ్రీదేవి, ఆర్.డి.ఓ .కే. పెంచల కిషోర్, ఏ.వో. ఏ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీగణపతి ఆలయంలో భారీ అన్నదానం



చోడవరం: కార్తీకమాసం వనమహోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గజపతినగరం గ్రామంలో మంగళవారం భారీ అన్నదానం నిర్వహించారు.

స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి భక్తుల సహాయ సహకారాలతో భారీ అన్నదానం నిర్వహించారు.

మాజీ సర్పంచ్‌లు కనిశెట్టి రామునాయుడు, మళ్ల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, స్థానిక యువత, గజపతినగరం, జుత్తాడ గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంభేరుపురం మగతా కళ్లాల వద్ద విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద స్థానిక మహిళలచే వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డిశెంబరు 14న వివేకానంద జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

చోడవరం: స్వామి వివేకానంద 157వ జయంతి సందర్భంగా జనజాగరణ సమితి, యోగా భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో డిశెంబరు 14న వివేకానంద జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు యోగా భారతి ట్రస్ట్ ఛైర్మన్ పి.పైడం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఉషోదయ జూనియర్ కళాశాలలో గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతలో వివేకానందుని స్ఫూర్తి నింపేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

6 నుండి 10 తరగతులకు ఒక గ్రూపు, ఇంటర్‌మీడియట్ ఒక గ్రూపుగా పోటీలు జరుగుతాయన్నారు.చోడవరం పట్టణంతో పాటు విశాఖ రూరల్ జిల్లాలోని విద్యార్థులు చదివే స్కూల్, కాలేజ్ తరగతి గదిలోనే నిర్వాహకుల సమక్షంలో వ్యాసరచన జరుగుతుందన్నారు. ప్రధమ బహుమతిగా ఒక లక్ష, ద్వితీయ బహుమతిగా 50 వేలు, తృతీయ బహుమతి 25 వేలు నగదు బహుమతులు ఉంటాయన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్, పూర్తి వివరాలకు 9948766306, 9291276900 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనజాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు, ఉషోదయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, వై.స్.ప్రిపాల్ రామారావు, తెలుగు లెక్చరర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రచనలో అంబేద్కర్‌ది కీలకపాత్ర

## విశాఖ రేంజ్ డి. ఐ. జి. రంగారావు



విశాఖ సిటీ: రాజ్యాంగ రూపకల్పనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని ధార పోశారని విశాఖ రేంజ్ డి. ఐ. జి. రంగారావు తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ , రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న రంగారావు మాట్లాడుతూ, రాజ్యాంగం దేశ పౌరులు అందరికి సమాన హక్కులు కల్పించి సమ న్యాయం అందేటట్లు చేసిందని అన్నారు. దేశ సమగ్రత మరియు ఐక్యతను సూచించే విధంగా రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలలోనే గొప్పదిగా ఆయన అభివర్ణించారు. గౌరవ అతిధిగా పాల్గొన్న ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రజలకు హక్కులు, విధులు కల్పించిందని తద్వారా ప్రజలందరికి సమాన అవకాశాలు కలిగాయని ఆయన కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ సంచాలకులు ఎం.శ్రీనివాస మహేష్ మాట్లాడుతూ, స్వాతంత్రపు పూర్వపు అంబేద్కర్ ఎదుర్కున్న అంటరానితనాన్ని నేటి సమాజం నిర్మూలించాలని ఆయన పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో డా.వి.ఎస్. కృష్ణా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకుల డాక్టర్ వి.రమేష బాబు, గీతం కళాశాల అసిస్టంట్ ప్రొఫెసర్ రహిమ్మున్నిసా తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించారు.

# దివ్యాంగ బాలలకు క్రీడా పోటీలు



చోడవరం: డిశెంబరు 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని చోడవరం పట్టణంలోని భవితా కేంద్రంలోని దివ్యాంగ బాలలకు మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించారు. రీసోర్సు ఉపాధ్యాయులు భీశెట్టి అప్పలరాజు, సరస్వతీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరుగుపందెం, బ్రాడ్ జంప్, డిస్క్ త్రో, సాఫ్ట్ బాల్ త్రో, కుర్చీ ఆట, స్కిప్పింగ్ పోటీలను జూనియర్, సీనియర్ విభాగాలలో నిర్వహించి, విజేతలను జిల్లా స్థాయిలో నిర్వహించు పోటీలకు పంపనున్నట్లు అప్పలరాజు తెలిపారు. క్రీడా పోటీలను క్లస్టర్ రీసోర్సు పర్సన్ కె.వి.యం.నాయుడు పర్యవేక్షించారు.

# ఏపిఈపిడిసిఎల్ లో ఘనంగా 70వ రాజ్యాంగ దినోత్సవం



విశాఖపట్నం : భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి నేటికి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో రాజ్యాంగదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్, డైరెక్టర్ ఆపరేషన్స్ ప్రాజెక్ట్ కె.రాజబాపయ్య, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యంగ పీఠికను సి.ఎం.డి.తో పాటు సంస్థ ఉద్యోగులంతా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా సి.ఎం.డి నాగలక్ష్మి సెల్వరాజన్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమైనదని తెలిపారు. రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. న్యాయ వ్యవస్థ, పాలనా వ్యవస్థలు ప్రజలకు రక్షణగా ఉంటాయని సమస్యలు ఎన్ని ఉన్నా.. పౌరులు తమ హక్కులను పరిరక్షించుకోవడమే కాకుండా వారి బాధ్యతలను కూడా నిర్వర్తించాలన్నారు. బడుగుబలహీనవర్గాలకు మెరుగైన విద్యను అందించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అంటరానితనం రూపుమాపేందుకు కృషి చేశారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఏపి ఈపిడిసిఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ ప్రాజెక్ట్ కె.రాజబాపయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు పి.వి.వి.సత్యనారాయణ, ఒ.సింహాద్రి, ఆర్.శ్రీనివాసరావు, వి.విజయలలిత, జి.శరత్ కుమార్, పి.ఎస్.కుమార్, పి.నాగేశ్వరరావు, ఎన్.గంగాధర్, కె.వి.సిహెచ్.పంతులు, కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఆర్థిక సాయం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. డిసెంబర్ 1 నుంచి ఆరోగ్యశ్రీ కింద శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి విశ్రాంతి సమయంలో రోజుకు రూ. 225 లేదా నెలకు రూ. 5 వేల ఆర్థిక సహాయం చేయనున్నట్టు సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 48 గంటల్లోనే ఇది నేరుగా వారి అకౌంట్‌లో జమ అవుతుందని తెలిపారు. 26 ప్రత్యేక విభాగాల్లో 836 రకాల శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఇది వర్తిస్తుందని.. ఇందుకోసం ఏడాదికి రూ. 268.13 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మంగళవారం స్పందన కార్యక్రమంపై సీఎం వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌తో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నేడు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం వైఎస్ జగన్ ప్రమాణం చేయించారు. స్పందన కింద వస్తున్న వినతుల పరిష్కారంలో నాణ్యత కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులపై వివరాలను సీఎం వైఎస్ జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైఎస్సార్ నవశకంపై కూడా సీఎం వైఎస్ జగన్ సమీక్ష జరిపారు. డిసెంబర్ 15 నుంచి 18 వరకు సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ఉంచాలని.. డిసెంబర్ 20 నాటికి ఇందుకు సంబంధించిన తుది జాబితాను ప్రదర్శించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న 52 సెంటర్ల ద్వారా సదరం సర్టిఫికేట్స్‌ను వారానికి రెండు దఫాలు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# విజయభాను సంపాదకీయం

మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కూటమి రూపుదిద్దుకున్నప్పటికీ, గవర్నర్ హటాత్తుగా బీజేపీ నేత ఫడ్నవీస్ చేత ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించడం అత్యంత నీతిబాహ్యామైన చర్య. రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి బీజేపీ అనుసరిస్తున్న వైఖరి ప్రజాస్వా మ్య నియమాలకు భంగకరంగా ఉన్నది. శాసనసభ ఎన్నికల అనంతరం బీజేపీ-శివసేన కూటమికి మెజారిటీ లభించినప్పటికీ ఆ రెండుపార్టీల మధ్య విభేదాల మూలంగా ప్రభుత్వం ఏర్పాటు కాలేదు. శివసేన మద్దతు లేకపోవడం వల్ల బీజేపీ అధికారం చేపట్టలేకపోయింది. కానీ ఆ తరువా త గవర్నర్ మిగతా పార్టీలకు కొద్దిపాటి సమయం ఇచ్చినట్టే ఇచ్చి సంప్రదింపులు కొలిక్కి వస్తున్న సమయంలోనే రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. కేంద్రం వెంటనే రాష్ట్రపతి పాలన విధించింది. ఆ తరువాత శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ చర్చలు కొనసాగి ప్రభుత్వ ఏర్పాటుకు అంగీకారానికి వచ్చాయి. శుక్రవారం రాత్రి వరకు చర్చలు కొలిక్కి వచ్చి ఇక ఏ క్షణాన్నయినా గవర్నర్‌ను కలుస్తాయనే అభిప్రాయం ఏర్పడ్డది. ఇంతలో శనివారం ఉదయం తొమ్మిది గంటలకల్లా గవర్నర్ బీజేపీ నేత ఫడ్నవీస్ చేత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. రాత్రికి రాత్రే బీజేపీ తమ మద్దతు లేఖలను సమర్పించడం, రాష్ట్రపతి పాలన ఎత్తివేయడం, ఫడ్నవీస్ పదవీ స్వీకారం చేయ డం జరిగిపోయింది. నిజానికి ఫడ్నవీస్‌కు ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి అవసరమైన బలం ఉన్న దా అనేది తెల్లారేలోగా గవర్నర్ ఏ విధంగా తేల్చుకున్నారనేది ఆశ్చర్యకరం. రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్‌కు రాష్ట్రప తి మాదిరిగా గురుతరమైన బాధ్యతలు ఉంటాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆయా పక్షాలు సమర్పించిన లేఖలను యథాలా పంగా స్వీకరించడం కాదు, వాస్తవ పరిస్థితిని తెలుసుకొని వ్యవహరించాలె. అవసరమైతే వివిధ రాజకీయపక్షాల నేతలతో చర్చించి వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలె. రాజ్యాంగపదవిలో ఉన్న వారు విచక్షణతో వ్యవహరించాలనేది ఇందుకే. ఎన్సీపీ శాసనసభాపక్ష నాయకుడు అజిత్ పవార్ చేతిలో ఎమ్మెల్యేల ఆమోదంతో తెలిపే లేఖ ఉన్న మాట నిజమే. కానీ ఆయన మద్దతు లేఖ ఇచ్చిన వెంటనే ఎన్సీపీ నేత శరద్‌పవార్ ఏర్పాటుచేసిన సమావేశానికి ఏ కొద్దిమందో తప్ప మిగతా ఎమ్మెల్యేలంతా హాజరయ్యారు. గవర్నర్ రాత్రి వేళ ఇచ్చిన అజిత్‌పవార్ లేఖను నమ్మి వెంటనే నిర్ణయం తీసుకొని హడావుడిగా ఫడ్నవీస్‌కు అధికారం అప్పగించకుండా, ఒక్కరోజు కూడా ఆగినా వాస్తవాలు తెలిసేవి. ఎన్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇచ్చిన ఒక్కరోజు వ్యవధి నిం డకముందే రాష్ట్రపతి పాలన విధించారు. ఇప్పుడు ఫడ్నవీస్‌కు మెజారిటీ నిరూపించు కోవడానికి ఈ నెల చివరివరకు గడువు ఇవ్వడమేమిటి? దీనినిబట్టి మొదట ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఆ తరువాత ఎమ్మెల్యేల బేరసారాలు సాగించడానికి బీజేపీకి వెసులుబాటు కల్పించినట్టవు తున్నది. కర్ణాటక, గోవా తదితర రాష్ట్రాలలో బీజేపీ అనుసరించిన విధానాలు అధికారంలో ఉన్న జాతీయ పార్టీ స్థాయికి తగినట్టుగా లేవు. బీజేపీ పెద్దలు ప్రత్యర్థులను కేసులు పెట్టి వేధించడం, తమకు మద్ద తు ఇస్తే ఊరట కలిగించడం కూడా అభ్యంతకరంగా ఉన్నది. హర్యానాలో దుష్యంత్ చౌతాలా మద్దతు ఇవ్వగానే ఆయన తండ్రి అజయ్‌చౌతాలా జైలు నుంచి విడుదల కావడానికి అనుమతి లభించింది. కొద్దికాలంగా నీటిపారుదల శాఖలో అక్రమాల పేర కేసులు పెట్టి అజిత్ పవార్‌పై ఒత్తిడి తెచ్చారు. అజిత్‌పవార్ ఈ ఒత్తిడి భరించలేక ఒక దశలో తాను రాజకీయాల నుంచి విరమిస్తానని కూడా అన్నారు. ఇప్పుడు అజిత్‌పవార్ తమ అధిష్ఠానం అనుమతి లేకుండానే బీజేపీకి మద్దతు లేఖను అందించడంతో ఈ అక్రమాలకు సంబంధించిన కేసులను రద్దు చేశారు. బీజేపీ శరద్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ మద్దతు లేనప్పటికీ, శాసనసభాపక్ష నేత అజిత్ పవార్‌ను లోబరుచుకొని మద్దతు లేఖ పొందిందనీ, ఇక ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తుందని స్పష్టం గా తెలిసిపోతున్నది. ఎన్సీపీ-కాంగ్రెస్ కూటమి శివసేనతో పొత్తు పెట్టుకోవడం మాత్రం మంచిదా అని కూడా కొందరు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవస్థ లో భిన్నాభిప్రాయాలు గల రాజకీయ పక్షాలుంటాయి. శాంతి యుతంగా ఎవరి సిద్ధాంతాలకు అనుగుణంగా వారు వ్యవహరిస్తు ంటారు. తమ సిద్ధాంతాల విషయంలో రాజీపడ కుండానే, ఇతరపక్షాలతో కొన్ని విషయాల్లో ఏకాభిప్రాయానికి వచ్చి ప్రభు త్వం ఏర్పాటుచేయడం సాధారణమే. శివసేనకు మద్దతు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ కొంచెం ఎక్కువ వ్యవధి తీసుకోవడం కూడా సమంజసంగానే ఉన్నది.

## డిసెంబర్ 1 నుండి నగరంలో అంతర్జాతీయ మెగా బాలల ఉత్సవం ప్రారంభం

విశాఖపట్నం: బాలలు తమలోని ప్రతిభా పాటవాలు మరియు దేశ సంస్కృతిని ప్రదర్శించుటకు వారిని ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా, కళలు మరియు సంస్కృతి యొక్క ఒక మెగా అంతర్జాతీయ పిల్లల ఉత్సవం నిర్వహించుటకు పోర్టు సిటీ వేదిక కానున్నది. ఈ ఉత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ సహకారంతో ఒక పేరొందిన గ్లోబల్ ఫ్యాషన్ గ్రూమింగ్ ఏజన్సీ డి లా వాలెంటీనా వారు 2019, డిసెంబర్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఆరు రోజులపాటు నిర్వహిస్తున్నారు. యూరోపియన్ దేశాలు మధ్య అత్యంత ప్రజాదరణ పొందిన బాలల ఉత్సవం లిటిల్ మోడల్ ఎర్త్ 2019 ఈసారి విశాఖ నగరంలోని నిర్వహిస్తున్నారు మరియు ప్రపంచ వ్యాప్తంగా కనీసం 20 దేశాల నుండి 75 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆశిస్తున్నారు.

లిటిల్ మోడల్ ఎర్త్ అనేది అంతర్జాతీయ పిల్లల పండుగ. అంతర్జాతీయ వేదికలపైన బాలల మరియు యువత ప్రతిభకు ప్రాచుర్యం మరియు జాతీయ సంస్కృతిన ప్రదర్శించుట అనే ఆలోచనతో ఈ ఉత్సవం ఉద్భవించింది. దక్షిణ ఆఫ్రికాలోని అమోన్ మోడలింగ్ అకాడమీ యొక్క అమండా క్రిడ్ వారిచే స్థాపించబడి దక్షిణ ఆఫ్రికాలో ఉద్భవించిన ఈ బాలల ఉత్సవం నాల్గవ ఎడిషన్ నిర్వహించబడుచున్నది. ఈ సందర్భంగా డి లా వాలెంటీనా సంస్థ యొక్క ముఖ్య కార్య నిర్వాహణాధికారి వాలెంటీనా మిశ్రా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభా వంతులైన బాలలను ఒక చోటకు చేర్చటం మరియు వారి దేశ సంస్కృతిని అంతర్జాతీయ వేదికలపైన ప్రదర్శింపచేయడటం ఈ ఉత్సవ లక్ష్యం అని చెప్పారు. ఇది రాష్ట్ర మరియు దేశ పర్యాటక అభివృద్ధికి కూడా దోహద పడుతుందన్నారు. ఈ ఆరు రోజుల ఉత్సవం డిసెంబర్ 1వ తేదీన ఆరంభమవుతుందని మరియు అంతర్జాతీయ జ్యూరీతో ఇంటర్వ్యూలు, టాలెంట్ రౌండ్, జాతీయ దినోత్సవం మొదలైన వాటితోపాటు పలు రకాల రౌండ్లు కలిగి ఉంటుందని మరియు ఈ ఉత్సవం భారత దేశంలో తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు వాలెంటీనా పేర్కొన్నారు.

## దివ్యాంగులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

***జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్***



విశాఖపట్నం : దివ్యాంగుల ను విభిన్న ప్రతిభావంతులు గా గుర్తిస్తూ ప్రభుత్వం వారికి అన్ని రంగాలలో రిజర్వేషన్లను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన 27 మంది దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. వృద్ధులు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లను ఉపయోగిం చుకొని అవకాశాలను అందిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు.

శారీరక లోపం ఉన్నప్పటికీ వీరు ఎంతో శ్రద్ధతో పని చేస్తారని, ఉద్యోగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. జీవీఎంసీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య మొదలైన శాఖలలో బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తూ 42 మంది దివ్యాంగులను ఎంపిక చేసి ఆయా శాఖలకు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వరరావు, డి ఆర్ ఓ ఎమ్. శ్రీదేవి, ఆర్ డి ఓ కే.పెంచల కిషోర్, ఏవో ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులు ఐక్యత కలిగి ఉండాలి

### : సమాచార శాఖ ఉప సంచాలకులు వి.మణిరాం



విశాఖపట్నం : కళాకారులు ఐక్యత కలిగి ఉంటే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించ వచ్చునని సమాచార శాఖ ఉప సంచాలకులు వి. మణిరాం పేర్కొన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్ కళాకారుల ఆత్మీయ కలయిక సందర్భంగా పోలీసు గ్రౌండ్స్, కైలాసగిరిలో ఏర్పాటు చేసిన క్రికెట్ మ్యాచ్ ను మంగళవారం నిర్వహించారు. క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన విశాఖపట్నం కళాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కళాకారుల అధ్యక్షులు కె.జనార్ధన్, హైదరాబాద్ కళాకారుల అధ్యక్షులు ఉదయ్ భాస్కర్, విశాఖపట్నం, హైదరాబాద్ కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిప్పాడ రోడ్ లో హరిత శోభ

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ రోడ్ కు రోడ్ కి ఇరువైపులా హరిత శోభ సంతరించుకున్నది. పర్యావరణం పెంపొందించే బాగంగా దివిస్ యాజమాన్యం చిప్పాడ రోడ్ లో రహదారి కి ఇరువైపులా పచ్చని చెట్ల పెంపకం ను చేపెట్టింది. చిప్పాడ దివిస్ ఫ్యాక్టరీ నుంచి అవంతీ కాలేజ్ వరకు సుమారు పది కిలో మీటర్ లు మే ర పచ్చదనం పెంపొందించేందుకు దివీస్ ఈ మొక్కలు నాటడం చే పెట్టింది. మొక్క లు నాశనం అవకుండా వీటి చుట్టూ ట్రీ గార్డులు నిర్మించి ప్రతిరోజు నీటిని పోయడం తో ఏపు గా పెరుగు తుం డంతో హరిత శోభ సంతరించుకున్నది.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడండి



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ లో గల నాయకులు, కార్యకర్తలతో మంగళవారం నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు వివరాలు గురించి వార్డుల వారిగా చర్చించినారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ మీ మీ వార్డులో ప్రతీ రోజు ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రచారం చేసి వారికి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల సీనియర్ నాయుకు మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

## జాతీయ స్కూల్ గేమ్స్‌లో పెందుర్తి జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



పెందుర్తి : ఢిల్లీలో ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు జరిగిన 65వ నేషనల్ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో అండర్-19 కేటగిరీలో పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముమ్మన సమీర్ కుమార్(బీసీటీ ప్రథమ సంవత్సరం) తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల తరపున కళా శాలకు చెందిన గండి రోహిణి(బైపీసీ ప్రథమ సంవత్సరం) తొలిసారిగా జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచింది. వీరిని కళాశాలలో ప్రిన్సిపాల్ పి.అరుణ్ కుమార్, వ్యాయామ సంచాలకులు ఎం.వెంకటరావు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళా శాల నుంచి వరుసగా పలువురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాల్లో రాణిం చేందుకు అనువైన పరిస్థితులు, వసతులు ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నా యన్నారు.

ఈ అభినందన కార్య క్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది శరగడం శ్రీనివాసరావు, కైలాసరావు, వై.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరం

చీడికాడ : మండలంలోని సీతయ్య పేట ఎంపీఈపీ పాఠశాల ఆవరణలో ఈనెల 27వతేదీన (నేడు) ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం గ్రామ పెద్దలు, శ్రీ సత్యసాయి భజన మండల, శంకర్ ఫౌండేషన్‌ల సహకారంతో అనకా పల్లి సత్యదేవ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరగనుంది. వైద్యులు బి.లక్ష్మి, నరసింహారావు, గీతాంజలి చదరం, వై.ప్రదీప్‌రాజ్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని నిర్వాహకులు అన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చీడికాడ : 70వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం విజయ రామ రాజుపేట ఎంపీఈపీ పాఠశాలలో అతిథి దేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలను వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలు వురు పేద విద్యార్థులకు దస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ం కె.వెంకటరావు, ఆరిపాక కామే శ్వరరావు, ఉపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యంగాన్ని నిర్మించిన గొప్పవ్యక్తి అంబేద్కర్

### స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరావు



పరవాడ : రాజ్యంగాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి అర్ అంబేడ్కర్ అని పరవాడ మండల స్పెషల్ అపిసర్ కోటేశ్వరావు అన్నారు. మండల కేంద్రమైన పరవాడలో గల మండలపరిషత్ కార్యలయంలో మంగళవారము అంబేడ్కర్ 70వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ అపీసర్ కోటేశ్వరావు హజరైన్నారు. అనంతరము అయన మాట్లడుతూ బారతరాజ్యంగాన్ని నిర్మించిన అంబేడ్కర్ గొప్పవ్యక్తి అని కొని యాడారు. రాజ్యంగాన్ని అందరూ అనుసరిం చాలనీ అన్నారు.అయన అడుగు జాడల్లో అందరూ నడవాలనీ తెలిపారు.

అనంతరము అదికారులు అందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఏంపిడిఒ కరుణా కుమారి, ఈఒఅర్ డి పద్మజ,యస్ డిటి సులోచన, అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ మరియు మండలములో గల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ ప్రియాంబల్ తెలుగు, ఇంగ్లీష్‌లో ఆవిష్కరణ



విశాఖపట్నం : భారతదేశ అత్యున్నత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తారీఖున ఆమోదించబడినది. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రాజ్యాంగం ఈ రాజ్యాంగం భారతదేశ సార్వభౌవక్తమని కాపాడుతూ దేశ సమగ్రతకు సమసమాజ నిర్మాణానికి తోడ్పడ్డానికి డా॥ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ ముసాయిదాను సమర్పించబడినది.

ఈసందర్భాన్ని పురస్కరించుకొని దళిత హక్కుల సమాఖ్య, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఎస్‌సి, ఎస్‌టి ఆఫీసర్స్ అసోసియేషన్, ఎంప్లాయీస్ అసోసియేషన్ అధికారులు కలిసి మంగళవారం పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌లో ఓపి బ్లాక్‌నందు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటం మరియు రాజ్యాంగ ప్రియాంబల్ తెలుగు మరియు ఇంగ్లీష్‌లో ఆవిష్కరించబడింది. ఈ ఆవిష్కరణకు పోర్టు హాస్పటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ జి. బాలసూర్యారావు మరియు పోర్టు డాక్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోర్టు హాస్పటల్ ఉద్యోగులు, పోర్టు ఆఫీసర్స్ పాల్గొని రాజ్యాంగబద్ధంగా ఉంటామని భారతదేశ ఖ్యాతిని కాపాడుతామని, కులమతాలకతీతంగా ప్రజలందరు కలిసి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం పాల్గొన్నవారు కొత్తపల్లి వెంకటరమణ, దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షులు, మల్లయ్యరాజుగారు, రాజశేఖర్, సర్దార్, రాజేష్, ఎల్.అప్పారావు, రామారావు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## వణికిస్తున్న చలి-పులి

కోటవురట్ల : పల్లెల్లో చలి తీవ్రత పెరిగింది. శీతల గాలులతో ప్రజలు వణికిపోతున్నారు. వారం రోజులుగా చలి గాలులు ఎక్కువగా వీస్తున్నాయి. దీని ప్రభావం చిన్న పిల్లలు, వృద్దులు, ఆస్తమా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీలు పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు. ఉదయం 9 గంటల వరకు పొగ మంచు కురుస్తూనే ఉంది. దీంతో రాత్రి పూట, తెల్లవారుజామున విధులు నిర్వర్తించే పారిశుద్య కార్మికులు సతమతమౌతున్నారు. వణుకుతూనే కార్మికులు వీధులు శుభ్రం చేస్తున్నారు. విధులకు వెళ్లే ఉద్యోగాలు చెవులు, ముఖానికి, చేతులకు మాస్కులు ధరించాల్సి వస్తోంది. అధిక మంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించకపోవడంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. చలిలో తిరిగే వ్యక్తులు ముందు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉన్ని దుస్తులు ధరించాలన్నారు. వృద్దులు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆస్తమా ఉన్న వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. బైక్‌లపై తిరిగే వారు ముక్కు కవర్ చేసేలా రుమాల్ లేదా మంకీ క్యాంపు ధరించాలన్నారు.

వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## మందుబాబులుకు జైలు, జరిమాన

పరవాడ : పరవాడ ట్రాఫిక్ పోలీస్ పరిదిలో మద్యం సేవించిపట్టుబడిన 31 మంది మందు బాబులుకు అనకాపల్లి కోర్టు లో హాజర పరుచారు. ఇందులో 9 మంది కి ఐదు రోజులు జైలు శిక్ష మరో 12 మంది కి ముడురోజులు జైలు శిక్ష మరో 10 మంది కి 1000 రూ జరిమానం విదించారనీ స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సిఐ డి.బంగారుపాప, ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, AT : VISAKHAPATNAM**
**E.P.106/2018 in A.A.13/2013**

Between :
M/s. Shriram City Union Finance Limited,
NAD Branch, Visakhapatnam ...D.Hr
And
P. Rama Devi and others ...J.Drs

**NOTICE UNDER ORDER 21 RULE 22 OF CPC**

To,
**J.Dr No.2:** **Sanapala Yesu Dasu,** S/o. Solloman, D.No.14-15-87, Srinivasa Nagar, Akkayyapalem, Visakhapatnam.
**J.Dr No.3:** **Munaparthi Srinivas,** S/o. Appa Rao, Design : KS-1, Dept : ANM/WSD/ECO/VSKP, PF No. 05040307, ID No.17835, ECO Rly, Marripalem, Visakhapatnam.
**J.Dr No.4:** **P.Srinivasa Rao,** Design : KS-1, Dept : Signal & Telecom, PF No. 805559, ID No.16827, ECO Rly, Kancharapalem, Visakhapatnam.

Take notice that the above named D.Hr company has instituted the above E.P against you for a sum of **Rs.3,19,343/-** with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P on **12-12-2019** at **10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

**ADAPA VENKATESWARA RAO,**
Advocate
Visakhapatnam.
Cell: 9441206458

## కోలాహలంగా బీసీ కార్పొరేషన్ ముఖాముఖి

మాకవరపాలెం : బీసీ కార్పోరేషన్ రుణాలకు రెండు రోజుల పాటు నిర్వహించిన ముఖాముఖి మంగళవారంతో ముగిసినట్లు ఎంపీడీవో అరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్‌కు ధరఖాస్తు చేసుకున్న వారిలో సోమవారం మాకవరపాలెం ఎస్‌బీఐ,ఐవోబీ, మంగళవారం ఏపీజీవీబీ, ఆంధ్రా బ్యాంక్, పీఏసీయస్ నర్సీపట్నంలోని మిగిలిన బ్యాంకులకు ముఖాముఖి నిర్వహించి నట్లు ఎంపీడీవో తెలిపారు. సుమారు 20వేలకు పైగా ఆన్‌లైన్ ధరఖాస్తులు రాగా, ముఖాముఖి ప్రక్రియకు తక్కువ శాతంమందే హాజరైనట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. మంగళవారం సుమారు 500పైగా అభ్యర్థులు హాజరు కావడంతో కార్యాలయ పరిసరాలన్నీ జన సందోహంలా మారాయి.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

మాకవరపాలెం ; రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగ పరిరక్షణ అందరి సామాజిక బాధ్యతని మాకవరపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శేష గిరిరావు అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి మంగళవారం నాటికి 70ఏళ్లు గడిచిన నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రసాదించిన హక్కులు, బాధ్యతలను ప్రతీ ఒక్కరూ విధిగా అనుసరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

### 70 వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని
## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు



పెద్దాపురం : 70వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి భారత రాజ్యాంగ ప్రవేశికపై కార్యాలయం ఏవో చిన్నారావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

సబ్బవరం : మండలంలోని పలు గ్రామాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, నూర్ భాసా, దూదేకులు, ఈబీసి, ఎంబీసి,కల్లుగీత కార్మికులు బ్యాంకు లింకేజీ సబ్సిడీ ఋణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 27 నుండి 29వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రమేష్‌నాయుడు తెలిపారు. మండల పరిషత్ సమావేశ మంది రంలో నిర్వహించే ఈ ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు దరఖాస్తు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ జెరాక్స్ కాపీలు, ఒరిజనల్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

## ఈనెల 28న వెలుగు కార్యాలయం స్త్రీ శక్తి భవనంలో జాబ్ మేళా

అచ్యుతాపురం : ఈ నెల 28 న స్థానిక వెలుగు కార్యాలయం (స్త్రీ శక్తి భవనం) లో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏరియా కోఆర్డినేటర్ పి అరుణకుమారి, జెడిఎమ్ ధర్మారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ సంస్థలు డెక్కన్ కెమికల్స్, +4 సెక్యూరిటీస్, వరుణ్ మోటార్స్, గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ హాజరగుతున్నట్లు తెలిపారు.

టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా కెమికల్, బిటెక్ (మెకానికల్, సివిల్, మెటలర్జి ) అర్హత గల అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జెరాక్సులతో ఉదయం 10 గంటలకు వెలుగు కార్యాలయం నందు హజరు కావాలన్నారు.

మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 7386713880, 7993312893, 83099 22923 లకు సంప్రదించాలన్నారు.

## న్యాయ విజ్ఞాన అంశాలపై అవగాహన సదస్సు



పెద్దాపురం : జాతీయ న్యాయ దినోత్సవాన్ని పుర స్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మరియు పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ కె.రత్నకుమార్ సత్వర న్యాయం, సమ న్యాయం, తదితర న్యాయ విజ్ఞాన అంశాలపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్ సునందమ్మ, అదనపు జెఎఫ్‌సి మెజిస్ట్రేట్ జోష్ణాదేవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేదుల సుబ్రహ్మణ్యం, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డీఐలో ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం




విశాఖపట్నం: స్వతంత్ర భారత రాజ్యాంగం అమోదింపబడి 70 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా, హిందుస్థాన్ పెట్రోలియం ఆధ్వర్యంలో నడు స్తున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో మంగళవారం నాడు ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డెప్యూటీ జనరల్ మేనేజర్ డా.సి.వి.నరసింహదాసు మాట్లాడుతూ ప్రతి పౌరునికి కొన్ని హక్కులతో పాటు బాధ్యతలను కూడా రాజ్యాంగం నిర్వహించిందని, దానికి ప్రతి ఒక్కరు నియమ బద్ధులై వున్నప్పుడే రాజ్యాంగ స్ఫూర్తి నిలబడుతుందని, యువత రాజ్యాంగాన్ని తప్పక చదవవలసిన అవ సరం వుందని అన్నారు. రాజ్యాంగ రూప కల్పనలో కృషి చేసిన మహనీయుల త్యాగ నిర తిని సీనియ మేనేజర్ మహేష్ కొనియాడారు. విద్యార్థులందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతకాపల్లి అయ్యప్ప సేవా పీఠం వద్ద భారీ అన్నసమారాధన



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామంలోని అయ్యప్ప సేవ పీఠం వద్ద అంతకాపల్లి పీఠం స్వాముల ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్న సమారాధన జరిగింది. అంతకాపల్లి గ్రామంలో స్వాములు మాలలు వేసి కార్తీక మాసం నాలుగో సోమవారం ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా స్వాములు మాల వేసి అయ్యప్ప స్వామికి ఉదయం, సాయంత్రం చన్నీటి స్నానం చేసి ప్రత్యేక పూజలు చేసి 41 దినములు దీక్షలు చేసి ఇరుముడి గట్టి శబరిమల యాత్ర చేస్తున్నారు.

ఈ కార్య క్రమంలో సేవా పీఠం అధ్యక్షుడు గొంప రమణ, వనం సూర్యనారాయణ, పి రమేష్, పి.అప్పల నాయుడు, గొర్లి ఎర్రి నాయుడు, గొర్లి అప్పా రావు, మిడతాడ జోగి నాయుడు, గొర్లి శ్రీనివాస రావు, సబ్బవరపు దేవుడుబాబు, లాలం సంతోష్, లాలం అచ్చం నాయుడు, వనం రంజిత్ కుమార్, జి.ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్, పవర్ లిఫ్టింగ్ మాస్టర్ విభాగంలో నూకరాజు రజత పతకం





భీమునిపట్నం: ఢిల్లీలో జరిగిన బెంచ్ ప్రెస్, పవర్ లిఫ్టింగ్ మాస్టర్ విభాగంలో భీమిలి డివిజన్ టిడిపి అద్యక్షుడు గంటా నూకరాజు రజత పతకం సాధించాడు ఈనెల 24 నుండి 27 వరకు మాస్టర్ విభాగంలో ఢిల్లీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ పోటీలకు రాష్ట్రం తరపున హాజరై రజత పతకం సాధించాడు. టీమ్ కోచ్ హెచ్. గణేష్ మరియు మేనేజర్ కె.శివ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ నుండి మాస్టర్, సీనియర్, జూనియర్ మరియు సబ్ జూనియర్ విభాగాలకు జరిగిన ఈ పోటీలకు గంటా నూకరాజుతో కలిసి బృందం బయలు దేరిన విషయం తెలిసిందే. అయితే జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో పాల్గొనడమే కాకుండా మాస్టర్ విభాగంలో గంటా నూకరాజుకి పతకం రావడం చాలా ఆనందించవలసిన విషయం మని ఇంటర్ నేషనల్ సిల్వర్ మెడలిస్ట్ నేషనల్ చాంపియన్ సకల కోటేశ్వరరావు, అన్నారు గంటా నూకరాజు మా అందరికీ ఆదర్శ మని, ఎంతో క్రమశిక్షణగా ఉంటూ, అందరికి మార్గ దర్శకునిగా ఉంటారని, వ్యాయామంకి వస్తే ఎంతో ఉత్సాహంగా ఉంటూ తనదైన శైలిలో జూనియర్స్‌కి కోచింగ్ ఇస్తుం టారని ఇలాంటి వ్యక్తికి రజితం కూడా చాలా చిన్నదని చెప్పారు. అందరికి మార్గద ర్శంగా ఉంటూ ఇంకా ఉన్నత మైన విజయాలు సాధించాలని ఆకాం క్షించారు. నూకరాజు ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సెక్రెటరీ సకల సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు మద్ది ప్రభాకర్, నేషనల్ పవర్ లిఫ్టర్ ఎం. సంజీవ్, నేషనల్ పవర్ లిఫ్టర్ సి.హెచ్. శేషుబాబు, నేషనల్ పవర్ లిఫ్టర్ కురందాస్ దానయ్య. భీమిలి డివిజన్ టిడిపి నాయుకులు కాసరపు నాగరాజు, చురకల రమణ, పెంట పల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాస రావు, కాసరపు ఎల్లాజి, కనకల అప్పల నాయుడు, కొక్కిరి అప్పన్న, పైడి పల్లి నర్సింగ రావు, మట్టా దాసు, వాసుపల్లి వంశీ, రాజగిరి రమణ, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, సంకురుభుక్త జోగారావు, కోశీద్రు శేఖర్, వాడ మొదలు సత్యారావు తదితరులు అభినందించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరము



అనంతగిరి : మండలంలోని కొండిబ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో విశాఖపట్నం స్టీల్ సిటీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 50 మంది గిరిజనులకునేత్ర పరీక్షలు నిర్వహిం చామని ఐదుగురికి కంటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామని, వారికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తామని ఎస్ ఎం బి సత్య నారాయణ కో ఆర్డినేటర్ శ్రీ సత్య ప్రకాష్ జిల్లా గ్లోబల్ యాక్షన్ టీమ్ కోఆర్డినేటర్ మంత్రి జగన్నాధ రావు తెలిపారు. అలాగే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ప్రతి సంవత్సరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడు తున్నామని గిరిజనులకు ఇలాంటి సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు.

ఈ కార్యక్రమానికి ఉపా ధ్యాయుల బృందం రాంప్రసాద్, మల్లేశ్వరి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



కంచరపాలెం : జివియంసి 39 వార్డు ఆది సేవ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ విశాఖ జిల్లా పార్లమెంట్ ఎస్సి సెల్ అద్యక్షుడు రెయ్యి వెంకటరమణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2 సంవ త్సరాల 11 నెలల 18 రోజులపాటు రేయింబవళ్ళ శ్రమించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంపాదించిన విజ్ఞానంతో క్రోడీకరించి తీర్చిదిద్దిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్26 భారత రాజ్యాంగ పరిషత్తు అప్పగించిన రోజునుపురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో డి. సూర్యనారాయణ, రెయ్యి అప్పారావు, పారిపిల్లి పైడిరాజు, కె.అప్పన్న, బాబురావు, పట్టా సంతోష్, సూరిబాబు తది తరులు పాల్గొన్నారు.

## భీమిలిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపల్ పి ఉమారాణి విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ఔనత్యాన్ని తెలియజేశారు.అనంతరం కళాశాల ర్యాలీ ఐ ప్రాంభించారు.ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చట్టం స్వేచ్ఛ సమక్యతా భావంతో మెసులు కోవటం ద్వారా బారత దేశపు అభివృద్ధి కోసం జాతిపిత మహ్మాత గాంధీ మరియు బారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నిలుపుకోవాలనినే ఉద్దేశ్యంతో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వేణుగోపాల్, కె.ప్రసాద్‌లు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సూర్య నారాయణ. అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు కె.రామారావు రాజ్యాంగం గురించి ఉపన్యాసం చేసి,విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం విద్యార్థులు అంబేద్కర్ విగ్రహానికి సెల్యూట్ చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాయిప్పాలెం జీవిఎంసి ప్రాథమిక పాటశాల హెచ్ ఎం రెడ్డిపల్లి అప్పల రాజు ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటలలో రాణించాలి

హెచ్.ఎం. సింహాచలం




భీమునిపట్నం : ప్రతి విద్యార్థి దూడ దేవిని ఆదర్శంగా తీసుకొని, చదువు తో పాటు,ఆట, పాటలలో రాణించాలని స్థానిక 18వ వార్డు, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం అన్నారు. మున్సిపల్ హైస్కూల్ లో 9వతరగతి చదువుతున్న విద్యార్థిని దేవి ఈనెల 24న విశాఖ,స్వర్ణభారతి స్టేడియంలో జరిగిన డబ్ల్యు.కె.ఐ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్-2019 రెండవ బహుమతి గా సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ గెలుపొందిన సందర్భంగా ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువే ప్రధానంగా కాకుండా ఆట,పాటలలో రాణించాలని చెప్పారు. దూడ దేవి విశాఖ, పరవాడ మండలం,తిక్క వానిపాలెం గ్రామానికి చెందినది ఈమె స్థానిక సమికృత సంక్షేమ హాస్టల్ లో ఉంటూ ఈ స్కూల్లో చదువుతుందని చెప్పారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు నయీం ఉద్దీన్,సుజాతా కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, వెంకటరావు,రామకృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 15, 31, 44 వార్డులలో ప్రజాదర్బార్ కార్యక్రమం



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజక వర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ మంగళవారం ఉదయం 8:00 గంల నుండి 9:30గం ల వరకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడుతున్న ప్రజాదర్బార్ ప్రోగ్రామ్ 15, 31, 44వార్డులకు సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆకాంక్షతో ఏదైనా అత్యవసర సమస్య ఎదురైతే తక్షణమే సమస్యల వద్దకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య లను క్లియర్ చేస్తున్నారు. మంగళవారం ప్రోగ్రామ్‌లో ప్రధానంగా దొండపర్తి ఏరియాకు చెందిన పేకేటి సోమరాజు, వయస్సు 59సం॥ల వ్యక్తి కిడ్నీ సమస్య వల్ల కింగ్ జార్జ్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందుతూ చనిపోయిన వారి కుమారునికి పెద్ద కర్మ ఖర్చుల నిమిత్తం రూ.3,000/- ఆర్థిక సహాయం, కోట వీధిలో నివాసముంటున్న 69సం॥ల మహిళకు మందుల కొరకు 7,000/-ల ఆర్థిక సహాయం చేసి ప్రజల మన్నలను పొందారు.

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో వచ్చిన నెహ్రూబజార్ నందు జరిగిన ఇంజినీరింగ్ పనులు డేబ్రెస్‌ను గడిచిన 2 సంవత్సరాల నుండి తియ్యకపోవడం వలన పురుగులు, దోమలు, తేళ్లు,జెర్రీలు తదితర కీటకాలు చేరి అటుగా సంచరిస్తున్న జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఫిర్యాదు రావటంతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆ ప్రాంతంలో పర్యటించి వెంటనే వ్యర్థాలు తొలగించాలని జీవీఎంసీ అధికారులు ను ఆదేశించటంతో మంగళవారం శానిటరీ సిబ్బందితో ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి వ్యర్థాలు తొలగించి పరిసర ప్రాంతాలు శుభ్రపరిచారు. కొత్త రేషన్ కొత్త పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంనకు 15వార్డ్ ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వార్డ్ ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, 44వార్డ్ ప్రెసిడెంట్ ఈరోతి చిన్ని కుమార్, రమణ రావు, కొల్లి రమేష్, జఫ్రుల్లాహ్, కృష్ణ, రామకృష్ణ, అన్నపూర్ణ, దేవి, రమేష్, శివ ప్రసాద్, వాసు, రాంకిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



పెద్దాపురం కోర్టు హాల్లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్‌సర్వీస్ కమిటీ చైర్మన్ కె. రత్న కుమార్, ప్రిన్సిపల్ జూనియర్‌సివిల్ జడ్జి సునంద మ్మ, అదనపు జే ఎ ఎఫ్ సి మెజిస్ట్రేట్ జోష్నా దేవి, బార్ ప్రెసిడెంట్ వేదుల సుబ్రహ్మణ్యం, న్యాయవాదులు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, పార లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నోలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



- నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం
- దేశవ్యాప్తంగా అన్ని ఇగ్నో కేంద్రాలలో వేడుకలు
- ఉద్యోగులు, విద్యార్థులచేత రాజ్యాంగ పీఠిక పఠనం

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ఈరోజు నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొంది. భారత రాజ్యాంగం ప్రకటింపబడి నేటికి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగాజరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఎం.వి.పి. కోలనీ లోని ఇగ్నో ప్రాంతీయ కేంద్ర కార్యాలయంలో ప్రాంతీయ సంచాలకులు డా.ఎస్.రాజారావు ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. తరువాత డా. రాజా రావు ఇగ్నో ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన రాజ్యాంగంగా పేరెన్నికగన్న మన భారత రాజ్యాంగాన్ని, ఆ రాజ్యాంగ పీఠికలోని స్ఫూర్తిని యధాతథంగా దేశంలో అమలుపరచగల్గిననాడే ఈ దేశం అన్ని విధాల అభివృద్ధి చెందగల్గుతుందని, ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్గించే ఘటనల్ని, కార్యక్రమాల్ని ప్రజలందరూ తిరస్కరించి రాజ్యాంగ పీఠికలో పొందుపర్చబడిన ప్రతీ అంశాన్ని మనసా వాచా కర్మేణా గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను ఉద్యోగులందరిచేతా చదివించారు.

అలాగే పీఠికను బ్యానర్లుగా ముద్రించి విద్యార్థులు, సందర్శకులు, ఇతర ప్రజల కోసం కార్యాలయ ఆవరణలోనూ, కార్యాలయం చుట్టు పక్కలా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు శ్రీ ఏ.ఎల్.పి.రావు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొటివాడ పంచాయితీ గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం



## గ్రామ కమిటీ అధ్యక్షునిగా అప్పలనాయుడు

సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గం టిడిపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండలంలోని గొటివాడ పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ తెలుగు మహిళ గ్రామ కమిటీ తెలుగు యువత గ్రామ కమిటీ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. గొటివాడ పంచాయితీలో గ్రామ కమిటీ ఎన్నికల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, మాజీ సర్పంచ్ వడిశల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల్లో గ్రామ కమిటీ అధ్యక్షునిగా బొండా అప్పలనాయుడు, ఉపాధ్యక్షునిగా ఉగ్గిన రమేష్, ప్రధాన కార్యదర్శిగా వడిశల శ్రీరామ్, కార్య నిర్వాహణ కార్యదర్శులు యర్రా లక్ష్మి, ఏలూరి రూపకుమార్, శీరం శ్రీను, కోట పరమేశ్వరరావు, ఏల్లేటు మహ లక్ష్మి, నందవరపు తాతారావు, కోశాధికారిగా కొట్యాడ నూక రాజును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కార్యవర్గ సభ్యులుగా ములుకూరి రామకృష్ణ, వడిశల అప్పారావు, వడిశల రామా రావు, శెట్టి సింహాచలం, గల్లా అప్పలనాయుడు, గొర్లి అప్పా రావు, యర్రా చినఅప్పారావు, పరవాడ మాధవరావు, వడిశల అప్పలరాజు, మరియు తెలుగు మహిళా గ్రామ కమిటీ అధ్య క్షునిగా బొండా శేషుకుమారి, ఉపాధ్యక్షులు సాలాపు రాములు, ప్రధాన కార్యదర్శి బొండా గాయత్రి, కార్యనిర్వాహణ కార్యదర్శి ఈశ్వరమ్మ, బి జయలక్ష్మి, ఏలూరి సత్యవతిని ఎన్నుకున్నారు. తెలుగు యువత అధ్యక్షునిగా ఏలూరి వెంకట రమణమూర్తి, ఉపాధ్యక్షులుగా బొండా పెదశ్రీను, ప్రధాన కార్యదర్శి నక్కా ఈశ్వరరావు, కోశాధికారి బొండా శేషు మరియు కార్యవర్గ సభ్యులు ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ రూరల్ ఉపాధ్యక్షుడు గవర అప్పారావు, రేషిపూడి రమణ, కోరాడ శ్రీనువాసరావు, సాలాపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులను ప్రోత్సహించాలి

యస్.రాయవరం : మహిళలను అన్ని రంగాల్లో ఆదరించి ప్రోత్సహించాలని బ్రాండిక్స్ ఇండియా పాట్నర్ దొరస్వామి అన్నారు. బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ పార్క్‌లో క్వాంటన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వార్షికోత్సవం నిర్వహించారు. మహిళా కార్మికులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పనిలో ప్రతిభ కనబరిచిన కార్మికులను, సిబ్బంది ప్రోత్సహించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ మహిళా కార్మికులు వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందిం చుకోవాలన్నారు. అందరూ ఆనం దంగా గడపడానికి సంవత్సరంలో ఒకరోజు కేటాయించడం జరిగిందన్నారు. మహిళలకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో. లక్ష్మణ్, హెచ్‌ఆర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఫిజియోథెరిపీతో వైకల్యం నయం

యస్. రాయవరం : వైకల్యం ఉన్న పిల్లలకు ఫిజియోథెరిపీ చేయడం వల్ల సమస్య నుంచి త్వరతగతిన బయడపడతారని ఎంఇఒ డివిడి ప్రసాద్ అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఫిజియో థెరిపీపై అవగాహన కల్పించారు. ముందుగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రతి వారం స్థానిక భవిత కేంద్రంలో ఉచితంగా వికలాంగు పిల్లలకు ఫిజియోథెరిఫీ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిజియోథెరిపీ డాక్టర్ లక్ష్మి మానస మాట్లాడుతూ వైకల్యం వున్న పిల్లల్లో సమస్యను గుర్తించిన వెంటనే ఫిజియోథెరిపీ చేయడం వల్ల సమస్య నుంచి బయటపడతారన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 54 కేజీల గంజాయి పట్టివేత

## ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, ఆటోను బైకు సీజ్ చేసిన రూరల్ యస్ఐ రవికుమార్




నర్సీపట్నం : రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లో రూట్ వాచ్ చేస్తుండగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 54 కేజీల గంజాయిని గుర్తించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై రవికుమార్ తెలిపారు. లోతుగెడ్డ సమీపంలోని గ్రామానికి చెందిన కొర్రా కిరణ్ తో పాటు గెమ్మిలి చంటి ఆటోలో తెస్తుండగా అఖిలేష్ యాదవ్ అనే వ్యక్తి పైలెట్గా ఆటోకి ముందు రావడం గమనించి తనిఖీలు చేశామని చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్సై విజయభాను ప్రతినిధికి తెలిపారు.

# ఘనంగా 70వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

## డీహెచ్‌పియస్ ఆధ్వర్యంలో పలుచోట్ల రాజ్యాంగ దినోత్సవం

## వేములపూడి, బాలయోగి గురుకుల కళాశాలలోనూ, అబీద్ సెంటర్, హాస్టల్‌లో కార్యక్రమాలు





నర్సీపట్నం : డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో వేములపూడి ప్రధాన కూడలిలోను, నర్సీపట్నం బాలయోగి గురుకుల బాలికల కళాశాలలను, అభద్ సెంటర్ లో, పాల్గాట్ సెంటర్ వద్ద గల ఎస్సీ బాలికల హాస్టల్ లోను 70వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పియస్ నాయకులు రాజబాబు, సిపిఐ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి మాట్లాడుతూ రాజ్యాంగ వాళ్ళు మాత్రమే ముఖ్యంగా స్త్రీలకు సమాజంలో స్వేచ్ఛ లభించిందన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలు ఏక్ అమావాస్య ఆవశ్యకత వచ్చిందన్నారు. మతాల పేరుతో దాడులు చేయడానికి అగ్రకుల, అధికారం, భూస్వాములు, మత ఛాందసవాదులు, ఏకం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీ హెచ్ పి ఎస్ సహాయ కార్యదర్శి మర్తి అప్పలరాజు,, పాలిటెక్నిక్ కాలేజి లెక్చరర్ డాక్టర్ చిట్లరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు అరుగోలు రాజుబాబు, వైఎస్‌ఆర్ సీపీ మహిళా నాయకురాలు చోటి, ఆర్ టి ఐ రాష్ట్ర సభ్యులు దొండా చిన్న అప్పారావు, వైఎస్‌ఆర్ సిపి వేములపూడి నాయకులు గుడివాడ లోవరాజు, పంచాయతీ కార్యదర్శి దేవాడ సంజీవరావు, బీసీ వార్డెన్ల సంఘ నాయకులు జయరామ్, వసతిగృహ సంక్షేమ అధికారులు రజిని ,ప్రభాకర్ అప్పారావు, ఏపీ ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ చంద్ర శారద, డికెయస్‌యస్ నాయకులు పక్కపల్లి నూకరాజు, యాదగిరి దాసు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో భారత రాజ్యంగా దినోత్సవం



అచ్యుతాపురం : స్థానిక గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యంగా దినోత్సవం సంధర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు గ్రంధాలయాధికారి బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి మేరుగు రాజారావు , సి హెచ్ ఏ కుమార రాజ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండర్ల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యంగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రొంగలి రాంబాబు, మారిశెట్టి వెంకటప్పారావు, కొణతాల సోమశేఖర్, అద్దెపల్లి విజయ్ ,బుద్ధ హేమలత, కొమ్ము లక్ష్మి తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాల హాస్టల్‌లో కాలం చెల్లిన మందులు



భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ బాలికల గురుకుల పాటశాలలో హాస్టల్ విద్యార్థినిలకు అందిచే వైద్యం విషయం లో ఇక్కడ పనిచేస్తున్న నర్స్ వి చిన్నమ్మలు చాలా నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థినులకు వైద్యం చేసే గది చాలా అపరిశుభ్రత గా వుండటం కనీస నిర్వహణ లేకుండా ఉన్నాది. ముఖ్యంగా కాలం చెల్లిన మందులు గదిలో నిల్వ వుంచడం, కనీసం ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూడా లేకపోవడం విడ్డూరం కాలం చెల్లిన మందు లతో పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆ విషయమై ప్రశ్నిం చగా స్టాఫ్ నర్స్ నుంచి సరైన సమాధానం లేదు. భీమిలి ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ సిద్ధార్థ, ఫార్మసిస్ట్ మరియు ఇతర సిబ్బంది తో వచ్చి పరిశీలిం చారు. కాలం చెల్లిన మందులు ఉన్న విషయాన్ని ధృవీకరించారు. ఈ విషయం పై పాఠశాల ప్రిన్సిపాల్ టి.ఎన్. స్వామిని ప్రశ్నించగా ఆయన పలుమార్లు హెచ్చరించి స్టాఫ్ ఆర్డర్ కూడా వేయడం జరిగిందని అన్నారు.

# జర్నలిస్టుల క్రీడలు ప్రశంసనీయం

## రెండోరోజు కొనసాగుతున్న పోటీలు

## ఉత్సాహంగా పాల్గొన్న మహిళా జర్నలిస్టులు




విశాఖపట్నం : సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టులకు క్రీడా పోటీలు ప్రత్యేకంగా నిర్వహించడం ప్రశంసనీయమని జీవిఎంసి పిడి యాదగిరి శ్రీనివాసరావు , ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ లు కొనియాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో బాగంగా రెండోరోజు మంగళవారం పలు అంశాలలో ఆయా పోటీలు నిర్వహించారు. లాంగ్ జంఫ్, టెన్నికాయిట్, త్రోబాల్, షటిల్ బ్యాడ్మింటన్ , క్యారమ్స్, చెస్ కేటగిరిల్లో ఈ పోటీలు జరిగాయి. ఉత్సాహభరితంగా పోటీలు కొనసాయాయి. మంగళవారం పోర్టు ఇండోర్, అవుట్ డోర్ మైదానాల్లో జరిగిన పోటీలకు పిడి యాదగిరి శ్రీనివాసరావు , డాక్టర్ జహీర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం తన సభ్యులకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు క్రమం తప్పకుండా రాష్ట్రస్థాయి, ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు విజెఎఫ్ ఆదర్శం అన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమ పాలకవర్గం హయంలో సభ్యులు సంక్షేమంతొ పాటు రాష్ట్ర స్థాయి ఇంటర్ మీడియా స్పోర్ట్స్ కూడా క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 3 వరకు ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ జరుగుతుందన్నారు. విజెఎఫ్ కార్యదర్శి సోడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతో ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 28 నుంచి క్రికెట్ సంబరాలు పోర్ట్ అవుట్ డోర్ మైదానంలో ప్రారంభం అవుతాయిన్నారు. 10 రోజులు పాటు పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతాయిన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్ బాబు, జి సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరావు, గిరిబాబు, వరలక్ష్మి, ఎమ్మెస్సార్ ప్రసాద్, గయాజ్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి

# హిందూ ధర్మ ప్రచారయాత్ర ప్రారంభం

**నిజామాబాద్కు విచ్చేసిన శ్రీ స్వాత్మానందేంద్రకు ఘనస్వాగతం పలికిన భక్తులు**
**మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ నివాసంలో పీఠపూజలు, భక్తులకు దర్శనం**
**నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న స్వామిజీ**
**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించనున్న స్వాత్మానందేంద్ర**





ఉమ్మడి నిజామాబాద్: విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి హిందూ ధర్మ ప్రచారయాత్ర ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. హిందూ ధర్మ ప్రచారయాత్రలో భాగంగా నవంబర్ 26 , మంగళవారం ఉదయం నిజామాబాద్ పట్టణానికి విచ్చేసిన శ్రీ స్వాత్మానందేంద్రకు మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, విశాఖ శ్రీ శారదాపీఠం నిజామాబాద్ భక్తులు ఘనస్వాగతం పలికారు. ధర్మపురి సంజయ్ నివాసంలో బస చేసిన స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. సాయంత్రం ధర్మపురి సంజయ్ నివాసంలో శ్రీ రాజశ్యామల అమ్మవారికి శ్రీ స్వాత్మానందేంద్ర స్వయంగా పీఠపూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అనుగ్రహభాషణం చేశారు. తదనంతరం శ్రీ స్వాత్మానందేంద్ర నిజామాబాద్ పట్టణంలోని పురాతన నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. స్వామివారికి ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామివారు స్వయంగా కంఠేశ్వరుడికి హారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా శ్రీ స్వాత్మానందేంద్ర మాట్లాడుతూ..తమ గురువర్యులు విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామివారి ఆదేశాల మేరకు భారతదేశమంతటా హిందూ ధర్మ ప్రచారయాత్ర చేపట్టినట్లు తెలియజేశారు. తొలుత ఎన్నో చారిత్రక దేవాలయాలకు, ఆధ్యాత్మిక క్షేత్రాలకు నెలవైన తెలంగాణ నుంచి యాత్ర ప్రారంభించినట్లు స్వామిజీ తెలిపారు. ఇప్పటి వరకు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్, మెదక్ జిల్లాలో దాదాపు 5000 కి.మీ. మేర యాత్ర పూర్తిచేసుకుని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అడుగుపెట్టినందుకు మిక్కలి సంతోషంగా ఉందని స్వామిజీ పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌లో శ్రీ స్వాత్మానందేంద్ర మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. నీలకంఠేశ్వర ఆలయం, శ్రీ చక్రేశ్వర ఆలయం, బసవలింగప్పగుడి, సిద్ధుల గుట్ట వంటి పలు దేవాలయాలను దర్శించి హిందూ ధర్మ ప్రచారం గావిస్తారు. అలాగే శ్రీ స్వాత్మానందేంద్ర స్వామివారిని విశాఖ శ్రీ శారదాపీఠానికి వెళ్లి దర్శించుకునే బదులుగా స్వామివారే స్వయంగా నిజామాబాద్ పట్టణంలోని భక్తుల ఇండ్లకు స్వయంగా విచ్చేసి దర్శనభాగ్యం కల్పించనున్నారు. శ్రీ స్వాత్మానందేంద్ర స్వామివారి పాదపూజల కోసం ధర్మపురి సంజయ్ నివాసంలో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా హిందూ ధర్మ ప్రచారయాత్ర తెలంగాణ సమన్వయకర్త సీహెచ్ కరణ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, స్వామి వారి తెలంగాణ హిందూ ధర్మ ప్రచారాయత్ర సమన్వయకర్త సీహెచ్ కరణ్ రెడ్డి, టీఆర్ఎస్వి నిజామాబాద్ కోఆర్డినేటర్ ఎజాజ్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, భరద్వాజ్ , బ్రాహ్మణ సమాజం నాయకులు రమేష్ కులకర్ణి, సిరిసిల్ల టీఆర్ఎస్వి కోఆర్డినేటర్ భరత్, టీఆర్ఎస్వి సిద్ధిపేట నాయకులు సాయి మరియు నిజామాబాద్ రాజకీయ నాయకులు మరియు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



## బీజేపి ఉత్తరాంధ్ర జిల్లాల జోన్ సమావేశం



విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల జోనల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాలులో నేడు జరిగిన భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రసంగాలను అందరూ వీక్షించి పిమ్మట రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్‌కి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ 26 నవంబర్ 1950న డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ సారధ్యంలో బాబూ రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, నెహ్రూ తదితర నాయకుల సూచనలు, సలహాల మేరకు రూపొందించబడిన రాజ్యాంగం ఆమోదించబడిందని తెలియజేసారు.

## వైయస్ఆర్ పార్టీ ఆఫీసులో భారత రాజ్యాంగ దినోత్సవాలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత్ రాజ్యాంగశీ 70 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వైయస్ఆర్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వాలు రాజ్యాంగశీ ను అనుసరించి నడుచుకుంటాయని, అదేవిధంగా అంబెడ్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు అని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయవరపు. భాస్కరరావు, శెట్టిబత్తుల.కుమార్ రాజా,బిఎస్వీ ప్రసాద్, బత్తుల. రవికుమార్, దడాల.సతీష్,ధారా.రమణ,తాటిపాక.కృష్ణ, బండారు. అర్జునరావు, బొబ్బిలి.వెంకన్న,గుల్లా.దాసు,కొల్లు.చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ సాహసి కార్యక్రమంలో పాల్గొన్న చిలుకూరి



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి జూనియర్ కాలేజ్ నందు మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్వహించిన మిషన్ సాహసి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రత్తిపాడు బీజేపీ కో-ఆర్డినేటర్ చిలుకూరి.రామ్ కుమార్ పాల్గొని బాలికలకు,స్త్రీ లకు స్వీయ రక్షణ ఎంత అవసరమో తెలియ చేస్తూ,ఈ రోజు స్త్రీ శక్తి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు.అదేవిధంగా టైకొండో లో ప్రతిభ గల విద్యార్థినులకు సర్టిఫికేట్లు,నోటు పుస్తకాలు అందచేసారు.

## భారత రాజ్యాంగం రచించి 70 సం.లు పూర్తి అయిన సందర్భంగా అంబేద్కర్ యూత్ బైక్ ర్యాలీ.



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి నవంబర్ 26వ తేదీ నాటికి 70 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా అన్నవరం దళిత నాయకులు,అంబేద్కర్ ఇండియా మిషన్ మరియు వివిధ గ్రామాలనుండి వచ్చిన అంబెడ్కర్ యూత్ వారి ఆధ్వర్యంలో బైక్స్ ర్యాలీ నిర్వహంచారు.ఈ ర్యాలీ లో భారత రాజ్యాంగం ఈ దేశానికీ శరణ్యం అంటూ జోహార్ అంబేద్కర్ అనే నినాదాలు చేస్తూ ర్యాలీ ని కొనసాగించారు.అనంతరం స్థానిక అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారత రాజ్యాంగం పీఠికతో ప్రతిజ్ఞపూనారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శెట్టిబత్తుల. కుమార్ రాజా,సరమర్ల. మధుబాబు,రాజాల. చిట్టిబాబు,రాయి.శ్రీనివాస్, కొల్లాబత్తుల.దిలీప్ కుమార్, బోడపాటి.శ్రీను,జె.చినబాబు, నిర్మల్ కుమార్,తాటిపాక.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా లలితా సహస్రహోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావంచ వద్ద కొలువైయున్న కనకదుర్గమ్మవారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకొని మంగళవారం లలితా సహస్రహోమం అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 10 గంటలకు పండితులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం హోమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.11 గంటలకు పూర్ణహుతి నిర్వహించారు.వేద పండితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలను అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,ప్రసాద్, ఆలయ అర్చకులు ప్రయాగ.రాంబాబు నిర్వహించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



విశాఖపట్నం: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో నగర ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామకృష్ణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నగర పార్టీ అధ్యక్షులు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళ్ళు ఆర్పించడం జరగింది. ఈ సందర్బంగా వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి అంటరాని తనం రూపొందేందుకు అంబేద్కర్ కృషి చేసారు. అంబెడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారు.

బడుగు బలహీన వర్గాలకు నామినేటెడ్ పదవులు పనుల్లో 50 రిజర్వేషన్లు కల్పించారు. నవరత్నాలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సీఎం జగన్ అందిస్తున్నారు. చంద్రబాబు నాయుడు దళితులను అనేక విధాలుగా అవమానించారు. టీడీపీ నేతలు దళితులపై దాడులకు తెగబడ్డారు. దళితుల్లో పుట్టాలని ఎవరైనా అనుకుంటారాని చంద్రబాబు దళితులను హేళన చేశారు. ఈ కార్యక్రమంలనికి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వి.జే అజయ కుమార్ , అనుబంధ విభాగం ల అధ్యక్షులు సత్యాల సాగరిక , రాధ , బాక్కి శాయం కుమార్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , యువ శ్రీ , రాష్ట్ర అనుబంధ సభ్యులు తుళ్ళి చంద్ర చేఖర్, మోహన బాబు , కళ్యాణ్ , బి. శ్రీను రావు , ముఖ్య నాయుకులు ఖాదర్ బాబా, పిడింట్ల ప్రసాద్ రెడ్డి , శ్రీనివాస్ , వెంకేట్ తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్‌డీఓ ఛైర్మన్ జి. సతీష్ రెడ్డి ఎంపిక



న్యూఢిల్లీ: యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన రాయల్ ఏరోనాటికల్ సొసైటీ అందించే ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌కు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) ఛైర్మన్ జి. సతీష్ రెడ్డి ఎంపికయ్యారు. క్షిపణి సాంకేతికతలను స్వదేశం లో అభివృద్ధి చేయడానికి సతీష్ రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఫెలోషిప్ అందిస్తున్నట్లు సొసైటీ పేర్కొంది. వైవిధ్యభరితమైన క్షిపణి వ్యవస్థలు, ఏరోస్పేస్ వాహనాలు, గైడెడ్ ఆయుధాలు, విమానయాన సాంకేతికతలను అభివృద్ధి, రూపకల్పనలలో సతీష్ రెడ్డి అందించిన సేవలను ప్రస్తావిస్తూ ప్రకటన విడుదల చేసింది రాయల్ ఏరోనాటికల్ సొసైటీ. గత వందేళ్ల అవార్డు చరిత్రలో సతీష్ రెడ్డి భారత్ నుంచి ఎంపికైన తొలి వ్యక్తి కావడం విశేషం.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అమలాపురం : అల్లవరం మండలం తాడికోన గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, కోడ్ నెం. 71 నందు గ్రామ మాజీసర్పంచ్ దాసరి అప్పలస్వామి అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అంబేడ్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్ చిత్రపటాన్ని బహూకరించి పూలమాలాంకరణ చేసి ఆవిష్కరించారు. పిల్లలకు విద్యాసామాగ్రిని అందజేసారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో కులాలు, మతాలు ఉన్నా అందరికి భారతరాజ్యాంగం ఆమోదయోగ్యమైన, ఆచరణీయమైనదిగా రచించారన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారత రాజ్యాంగాన్ని తుదిరూపు తీసుకొచ్చారని తెలియజేసారు. తాను అనుభవించిన కులవివక్షతను ఇతరులు అనుభవించకూడదని రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి సమాజంలోని ఉన్నత వర్గాలతో సమానంగా ఎదిగేందుకు రాజ్యాంగంలో హక్కులను కల్పించారని కొనియాడారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో భారత రాజ్యాంగాన్ని అమలుపరచినప్పుడే రాజ్యాంగాన్ని గౌరవించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ వైఎస్ఆర్‌సిపి ప్రెసిడెంట్ శిరంగు వీరబాబు, అంగన్‌వాడీ వర్కర్ గెడ్డం మణికుమారి, ఆయా నీతిపూడి నాగమణి, గ్రామ వాలంటీర్లు గుమ్మళ్ళ చరణ్‌రాజ్, దాసరి సతీష్, బడుగు దీపిక, కత్తుల ప్రసాద్, సాధనాల వెంకట సుబ్బారావు, నీతిపూడి మురళీకృష్ణ, ఆశావర్కర్ ఉండ్రు సత్యవతి, దాసరి సుబ్బలక్ష్మి, దాసరి విజయశాంతి, బడుగు కీర్తి, దాసరి మేరీరత్నం మరియు అంగన్‌వాడీ పిల్లలు పాల్గొన్నారు.

మద్యంసేవించి వాహనం నడుపరాదు

## వాహనాలు సీజ్




కాకినాడ: మద్యం సేవించి వాహనాలు నడపరాదని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. ఉపరవాణా కమీషనర్ సిహెచ్.ప్రతాప్ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో తనిఖీ లైసెన్స్,సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసారు.

## రుణాలకు లబ్ధిదారుల ఎంపిక



రౌతులపూడి: 2019-2020 సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ 58, ఓసి 196 కార్పొరేషన్, ఎస్సీ 45,ఎస్టీ 8, క్రిస్టియన్ మహిళ 2, ఆదర్శ 4, కార్పొరేషన్ల ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు మొత్తం 314 దరఖాస్తులు తమ తమ అర్జీలను గ్రూపు వారీగా విభజించి ఆంధ్రా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా,డి సి సి బి బ్యాంకు, తుని బ్యాంకులకు కేటాయించారు.

# అంటరానితనాన్ని రూపుమాపాలి

## సంక్షేమ ఫలాలను బడుగు, బలహీన వర్గాలు వినియోగించుకోవాలి

## డా.బిఆర్ అంబేడ్కర్ నిర్మించిన రాజ్యాంగాన్ని అందరూ అనుసరించాలి

## - రాజ్యాంగ నిర్మాణ దినోత్సవంలో వెల్లడించిన కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం : బడుగు, బలహీన వర్గాలు సంక్షేమ ఫలాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి పార్లమెంటులో ప్రవేశపెట్టిన దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శిక్షణ కలెక్టర్, ఆర్డీఓ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డా.బి.ఆర్.అం బేద్కర్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. రాజ్యాంగాన్ని అందరూ అనుసరించాలన్నారు. అంటరానితనాన్ని రూపుమాపాలని చెప్పారు. ఆయన అడుగు జాడల్లో అందరుమూ నడవాలని తెలిపారు. భారత దేశ పౌరిడిగా పౌరులు, సమూహాలు, సంస్థలు లేదా పౌర సంస్థల మధ్య ప్రతి వివాదం శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించడాలనే నాగరిక సమాజం యొక్క సార్వత్రిక సూత్రంపై విశ్వాసాన్ని ధృవీకరిస్తూ, దేశం యొక్క సమగ్రత మరియు ఐక్యతకు పెరుగుతున్న ప్రమాదం దృష్ట్యా, భారత దేశంలోని ఏ ప్రాంతంలో నైనా లేదా నా పొరుగు ప్రాంతంలో ఏదైనా వివాదం విషయంలో శారీరక హింసను ఆశ్రయించ కూడదనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, శిక్షణ కలెక్టర్ ప్రతిష్ట, రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిశోర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జయ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి పార్లమెంటులో ప్రవేశపెట్టిన దినోత్సవం సందర్భంగా డా.అంబేద్కర్ ఫోటోకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రాజ్యాంగ ప్రతిజ్ఞను కలెక్టర్ వి.వినయ్ చంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ ప్రతిష్ట, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, ఆర్డిఓ పెంచల కిశోర్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ. శ్రీనివాసరావు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'దేశంలో క్రీడలు ద్వారా జాతీయ సమైఖ్యతా భావం

- 65వ అండర్-19 క్రీడల పోటీలు ప్రారంభం
- జాతీయ బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం
- ప్రారంభించిన పుదుచ్చేరి




యానాం: క్రీడలను నిర్వహించడం ద్వారా దేశంలో సమైఖ్యతాభావం మరింత పరిడవిల్లుతుందని పుదుచ్చేరి ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక డాక్టర్ వైఎస్సాఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో 65వ బాలుర అండర్-19 జాతీయ బాస్కెట్బాల్ పోటీ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాంలో జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించడం చాలా గర్వంగా వుందని దీనికి పూర్తిగా సహకరించిన పుదుచ్చేరి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. యానాంలో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఆతిధ్యం ఇచ్చేలా తద్వారా నేటి యువతీ, యువ కుల్లో క్రీడల ప్రాధాన్యతను చాటి చెప్పాల్సిన ఆవశ్యకత గూర్చి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించామని క్రీడలు విజయవంతం అయ్యేలా అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియంలో జాతీయజెండాను మంత్రి మల్లాడి కృష్ణారావు, క్రీడాపతాకాన్ని నేషనల్ స్కూల్ గేమ్స్ అబ్జర్వర్ --- అబ్జర్వర్ తనుష్క చట్ బార్ ఎగురవేశారు. అనంతరం బాస్కెట్ బాల్ పోటీలకు తరలివచ్చిన 26 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అదేవిధంగా క్రీడల ప్రారంభ సూచికగా గాలిలోనికి రంగురంగుల బెలూన్ను ఎగురవేశారు. అదేవిధంగా స్థానిక జవహర్ బాలభవన్ చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, గారెడీ, కోలాటం అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రుద్రగౌడ, పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమీషనర్ గౌరీసరోజ, ఎస్పీ భక్తవత్సలన్, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన క్రీడాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నవోదయపై ఆంధ్రప్రదేశ్ విజయం.. ఒడిస్సాపై పుదుచ్చేరి విజయం.. ఆంధ్రప్రదేశ్ జట్టు జవహర్ నవోదయ విద్యాలయపై 74-41 తేడాతోను, పుదుచ్చేరి జట్టు ఒడిస్సాపై 6944 తేడాతోను విజయం సాధించాయి.

# రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు న్యాయం

- విలువలకు కట్టుబడి ఉన్న నేత సీఎం జగన్మోహన్ రెడ్డి
- ప్రజలందరకూ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు
- విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు
- ఘనంగా 'ఉత్తరం'లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





సీతమ్మధార : భారత రాజ్యాంగం పొందుపరిచిన హక్కుల ద్వారానే అణగారిన వర్గాల వారికి పూర్తి న్యాయం జరుగుతుందని వైఎస్ఆర్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక ఉత్తర నియోజకవర్గం వైకాపా పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను విశాఖ జిల్లా పార్లమెంట్ యస్.సి సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో కేకే రాజు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబెడ్కర్ రాసిన ఈ భారత రాజ్యాంగం వలన అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, అదే రాజ్యాంగ విలువలను పాటిస్తూ మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ న్యాయం జరిగేలా పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అందరి మన్ననలు చూరగొంటున్నారని కొనియాడారు. ప్రతిపక్ష నాయకులైన చంద్రబాబు నాయుడు, ఆయన తోక పార్టీ అయిన పవన్ కల్యాణ్ ప్రజా సంక్షేమంపై అనవసర రాద్ధాంతం చేసి రాజ్యాంగాన్ని పరిహారం చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగకుండా సంక్షేమ పథకాలను అడ్డుకోవడం మాని సహకరిస్తే ప్రజలకు మరింత న్యాయం జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం దేశంలోనే పలువురు మేధావుల మన్ననలను చూరగొంటోందని కేకే రాజు అన్నారు. రాజ్యాంగానికి విలువలనిస్తూ పదవీ కాలం చేపట్టిననాటినుండి సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తూ అణగారిన వర్గాల వారికి ఉన్నతమైన జీవితాన్ని కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ కోట్లాది మంది అభిమానాన్ని సంపాదిస్తూ వారి జీవితాల్లో సుఖసంతోషాలను నింపుతున్న జగన్ పాలనకు ప్రజలంతా సహాయ సహకారాలందజేస్తున్నారని అన్నారు. అధికారం చేపట్టాక అర్హత కలిగిన అన్ని రంగాల వారికి నాలుగు లక్షల ఉద్యోగాలతో ఉపాధి కల్పిస్తూ నిరుత్సాహంగా ఉన్న యువతలో నూతనోత్సాహాన్ని కలిగించారన్నారు. ప్రపంచ దేశాల్లో ఏ దేశానికీ భారత రాజ్యాంగంవంటి విధి విధానాలు లేవని రాజ్యాంగం ఆత్మ లోతుల్లోకి వెళితే మాత్రం అదో మహా చారిత్రాత్మక, విప్లవాత్మక పత్రమని, దీని వెనుక ఎన్నో పోరాటాలు, మరెన్నో ఆకాంక్షలు, సామాజిక విప్లవ అభినివేశాలు కనిపిస్తాయన్నారు. కుల, మత, వర్ణ, వర్గ వివక్ష లేకుండా ఒకే తరహా హక్కులు, అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్లు, అధికార, మతంఅంటూ లేని లౌకిక వాదం.. ఇవన్నీ కలిసి ఒకేసారి అమల్లోకి రావడం ప్రపంచంలోని మరే దేశంలోనూ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మయాంక్ 'మాయ'




దుబాయ్: బంగ్లాదేశ్‌తో తొలి డే నైట్ టెస్టులో సెంచరీతో చెలరేగిన టీమ్ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ(136) ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రేటింగ్‌ను మరింత మెరుగుపరచుకున్నాడు. టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్(931 రేటింగ్), రెండో స్థానంలో కొనసాగుతున్న కోహ్లీ(928) మధ్య మ్యాచ్‌కు ముందు అంతరం 25 పాయింట్లుగా ఉండగా ప్రస్తుతం ఆ తేడా 3 పాయింట్లకు తగ్గింది. టెస్టు ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్న యువ ఓపెనర్ మయాంక్ అగర్వాల్(10) ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి దూసుకొచ్చాడు. భారత్ నుంచి టెస్టు వైస్ కెప్టెన్ రహానె(759) ఐదో ర్యాంకు సాధించాడు.

బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో విశేషంగా రాణించిన పేసర్లు ఇషాంత్ శర్మ, ఉమేశ్ యాదవ్ కెరీర్‌లో బెస్ట్ పాయింట్లను అందుకున్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఇషాంత్ 17, ఉమేశ్ 21వ స్థానాల్లో నిలువగా అశ్విన్ 10, మహ్మద్ షమీ 11వ ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. యువ స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా ఐదో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ జాబితాలో జడేజా రెండు అశ్విన్ ఐదుతో తమ స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

# సీఎం మాట ఇస్తే నెరవేరుస్తారు



పశ్చిమగోదావరి : ఇచ్చిన మాట ప్రకారం 2020 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు స్పిల్, కాపర్ డ్యాం పనులు పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పోలవరంలో పర్యటించిన మంత్రి కాపర్ డ్యామ్‌ను పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే నెరవేరుస్తారని.. ఆయన మాట ప్రకారం నవంబర్ ఒకటి నుంచి పోలవరం పనులు ప్రారంభించామని తెలిపారు. డిసెంబరు ఒకటి నుంచి పనులను మరింత వేగవంతం చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు కచ్చితంగా కట్టి తీరుతామని, సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా స్పిల్ వే ద్వారా నీరు అందిస్తామని స్పష్టం చేశారు. కాపర్ డ్యాం ముందు నిర్మించడం వల్ల ఏజెన్సీ ప్రాంతాలు మునిగిపోయాయని, 18000 కుటుంబాలను మే నెలలోపు తరలిస్తామన్నారు. అలాగే పోలవరం రివర్స్ టెండరింగ్ ద్వారా వెయ్యి కోట్ల రుపాయల ప్రజాధనం కాపాడామని మంత్రి గుర్తు చేశారు. రూ.55,000 వేల కోట్ల పోలవరం ప్రాజెక్టు ఇప్పటికీ రూ.17000 వేల కోట్ల పని మాత్రమే జరిగిందని వెల్లడించారు. కేవలం 30 శాతం మాత్రమే పనులు పూర్తయితే చంద్రబాబు నాయడు 75 శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 2018 నాటికే పోలవరం పూర్తి చేస్తామని టీడీపీ నాయకులు చెప్పారని, దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### వంకర బుద్ధి మార్చుకోవాలి

టీడీపీ నాయకులు తమపై బుద్ధివంకరగా మాట్లాడుతున్నారని మంత్రి అనిల్ కుమార్ విమర్శించారు. దేవినేని ఉమా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని, తమ వంకర బుద్ధి మార్చుకోవాలని హెచ్చరించారు. చంద్రబాబుకు భయం పట్టుకుని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఆయన్ మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఎద్దేవా చేశారు. బాబుకు ఇష్టమైన సింగపూర్ వెళ్లి చికిత్స చెయించుకోవాలని హితవు పలికారు.


# నవరత్నాలతో సంక్షేమ పాలన

విజయవాడ: అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలి నాని, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, బొప్పన భవకుమార్, దేవినేని అవినాష్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ... సీఎం వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాలకు నామినేటెడ్ పదవులు, పనులలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. నవరత్న పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. దళితులను చంద్రబాబు అనేక విధానాలుగా అవమానించారని విమర్శించారు. దళితులపై టీడీపీ నేతలు దాడులకు తెగబడ్డారని మండిపడ్డారు.

# అయోధ్య తీర్పుపై సున్నీ వక్ఫ్ బోర్డు అనూహ్య నిర్ణయం

లక్నో: అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పునకు వ్యతిరేకంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయరాదని సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు సున్నీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ జుఫర్ ఫరూఖి మంగళవారం వెల్లడించారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులకు గానూ ఏడుగురు సభ్యులు పాల్గొన్న బోర్డు కీలక సమావేశంలో... సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా రివ్యూ పిటిషన్ వేయరాదని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం ఆరుగురు సభ్యులు రివ్యూ పిటిషన్ వేయరాదన్న అభిప్రాయాన్ని వెల్లడించారని ఫరూఖీ వెల్లడించారు. కాగా అయోధ్యలో మసీదు నిర్మాణం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన ఐదు ఎకరాల భూమిని తీసుకోవాలా వద్దా అన్నది బోర్డు ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలిపారు. ఈ అంశంపై మరింత సమయం అవసరమని, షరియత్ ప్రకారం ఇది సరైనదా అన్నది ఆలోచించాల్సి ఉందని సభ్యులు భావిస్తున్నట్టు ఫరూఖీ వెల్లడించారు. బాబ్రీ మసీదు-రామ జన్మభూమి వివాదం కేసులో సుప్రీంకోర్టు ఈ నెల 9న తుది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వివాదాస్పద 2.77 ఎకరాల భూమి మొత్తాన్ని రామ్ లల్లాకి అప్పగించాలనీ... మసీదు నిర్మాణం కోసం అయోధ్యలో 5 ఎకరాల భూమి కేటాయించాలని సుప్రీం ఆదేశించింది.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com